



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 11, జులై 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం


# రాష్ట్ర వనరులు, సంపదను ప్రజలకే పంచుతాం



- రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇస్తాం
- బడ్జెట్ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాల రూపకల్పన
- నిజమైన రైతులకు భరోసా అందించడానికి ప్రజల నుండి అభిప్రాయ సేకరణ
- ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** బుధవారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో రైతు భరోసా పథకంపై రాష్ట్ర కేబినెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృత సాయి సమావేశం జరిగింది. సమావేశంలో కేబినెట్ సభ్యులు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో రైతులు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులు వివిధ వర్గాల వారు హాజరై, రైతు భరోసా అమలుకు అభిప్రాయాలు, సూచనలు చేశారు. సమావేశానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర వనరులు, సంపదను ప్రజలకే పంచుతామన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజల జీవన భృతి కి దోహదపడుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామన్నారు.

వివరాలు 2లో..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మందుబాబుల ఆగడాలు

### అడిగేవారే లేరని అరాచకం...!



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** సరస్వతి నిలయంలో మందు బాబులు చిందులేస్తున్నారు. రాత్రి అయితే చాలు మందు బాటిళ్లు, సోడా, స్టఫ్‌ను కాలేజీలోకి తీసుకొచ్చి ఎంజాయ్ చేస్తున్నారు. ఈ అరాచక ఘటన ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వెలుచూసింది. జూనియర్ కళాశాల ఆవరణలో రాత్రివేళల్లో మందుబాబులు అడ్డాగా మార్చుకుంటున్నారు. నిత్యం మందు తాగుతూ కళాశాల ప్రాంగణంలో విచ్చలవిడిగా సీసాలు విసిరేస్తున్నారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను గమనించిన ప్రజలు కళాశాల ఆవరణను బార్‌గా మార్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కళాశాలలో కనీస భద్రత కల్పించకపోవడంతోనే మందుబాబులు రెచ్చిపోతున్నారని చెబుతున్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో మందుబాబులు ఎదేచ్ఛగా కళాశాలలోకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యం సేవించే మందుబాబుల ఆగడాలకు అడుకట్టవేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎంఎన్‌సి సంస్థలో 11మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

2లో...



## ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి



2లో...

## మంత్రి తుమ్మలకు అభినందనలు



2లో...

# రాష్ట్ర వనరులు,సంపదను ప్రజలకే పంచుతాం

**మొదటి పేజీ తరువాయి**



ఇచ్చిన హామీని అమలు చేయడం కోసం ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయకుండా పెండింగ్లో పెట్టిన రైతుబంధు నిధులను సమయానుకూలంగా ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనందున, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓటాన్ అకౌంటు బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే నిధులను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలోనే రైతు భరోసా పథకం అమలుపై విధివిధానాల రూపకల్పనకు ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ నియామకం చేసిందన్నారు. ఇట్టి సబ్ కమిటీలో భట్టి విక్రమార్క నైన నేను, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, దుద్దిల శ్రీధర్ బాబు లు సభ్యులుగా ఉన్నామన్నారు. రైతు భరోసా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించి, ఈ పథకం అమలు కోసం ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటన చేసి, ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి విధివిధానాలు రూపొందించాలని నిర్ణయించామన్నారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నిజమైన రైతులకు రైతు భరోసా అందించడానికి అన్ని వర్గాల ప్రజల నుండి అభిప్రాయ సేకరణ జరుగుతున్నదని తెలిపారు. పేద రైతులకు సహకారం అందించడానికి ప్రభుత్వం ఓపెన్ మైండేడ్ గా పనిచేస్తున్నదని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ఆలోచనల మేరకు నిజమైన రైతుకు రైతు భరోసా అందిస్తామన్నారు. గతంలోలా లోపాలు, ఆర్థిక నష్టాలు తలెత్తకుండా, కష్టపడ్డ చిన్న, సన్నకారు రైతులకు చేయూత ఆదుకోవాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి అన్నారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా చెల్లింపులకు ప్రజల అభిప్రాయ సేకరణ చేపడుతున్నామని అన్నారు. నిజమైన రైతును ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టే, ప్రతి రూపాయి, రాష్ట్ర ప్రజలు వివిధ రూపాల్లో చెల్లించిందేనని ఆయన అన్నారు. గతంలో ఏ పథకం చేపట్టిన ప్రజల అభిప్రాయాలు తీసుకోలేదని, నాలుగు గోడల మధ్య తీసుకున్న నిర్ణయాన్ని అమలుచేసేవారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రతి పైసా అకౌంట్ చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఓపెన్ గా డిబేట్ చేసి, ప్రజలు, రైతుల నుండి ఏ అభిప్రాయాలు వస్తాయో, ఎవరికి సాయం చేస్తే, ఆ రైతులు మంచిగా, ఆనందంగా ఉంటారో, వివరాలు సేకరించి అమలు చేయడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. రాష్ట్రంలోని మిగతా 9 ఉమ్మడి జిల్లాల్లో రైతులు, ప్రముఖులు, ప్రజల అభిప్రాయాలు సేకరించి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో పెట్టి, నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులు, రైతుసంఘల నాయకులు, కౌలు రైతులు, డాక్టర్లు, అడ్వకేట్, జర్నలిస్టులు, శాస్త్రవేత్తలు, పలువురు వారి వారి అభిప్రాయాలను సమావేశంలో వివరించారు. సాగు భూమికే భరోసా అందజేయాలని, చిన్న సన్నకారు రైతులకు న్యాయం చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్యాక్స్ చెల్లింపుదారులను మినహాయించాలని, ఏజెన్సీ ప్రాంతంలో పట్టాలేని రైతులకు రైతు భరోసా అందించాలని కొందరు అభిప్రాయపడ్డారు. అన్ని పంటలకు బోనస్ అందించాలని, కౌలు రైతులకు బోనస్, పట్టా రైతులకు రైతు భరోసా అందించాలని, కౌలు రైతుల గురించి ఆలోచించాలనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు రామసహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే లు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వ్యవసాయ అధికారులు విజయనిర్మల, బాబూరావు, అధికారులు, రైతులు, వివిధ వర్గాల వారు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి





ఖమ్మం, సూర్య బ్యూరో జూలై 10: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ బదిలీలకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, జిల్లా క్యాడర్ పోస్టుల బదిలీ ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనల ప్రకారం 4 సంవత్సరాలు ఒకే చోట సర్వీసు పూర్తి చేసిన సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని, అదే సమయంలో 2 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, జూలై 9 నుంచి జూలై 12 వరకు బదిలీల కొరకు దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలో నాలుగు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి తప్పనిసరిగా బదిలీ కావాల్సిన ఉద్యోగులు, శాఖ పరిధిలోని ఖాళీల తుది జాబితాను రూపొందించి ఉద్యోగస్తులకు అందుబాటులో పెట్టాలని, రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులలోని ప్రాధాన్యత క్రమం వరుసలో బదిలీలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా స్థాయి క్యాడర్ బదిలీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బదిలీ కోసం వచ్చిన దరఖాస్తు వివరాలను నమోదు చేసి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి నిబంధనల ప్రకారం బదిలీ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, జిల్లాస్థాయి క్యాడర్ పోస్టుల బదిలీ దరఖాస్తులను కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పరిశీలిస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ ఎదుట బస్ షెల్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. త్రాగునీటికీ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం నియంత్రించాలని, ప్లాస్టిక్ బాటిళ్లు వాడకూడదని, స్టీల్ వాటర్ బాటిళ్లు వాడాలని ఆయన తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి నెల నెలా వేతనం అందేలా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ కొరకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడా శ్రావణ్ మాతృమూర్తికి నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## ఎంఎన్‌సి సంస్థ లో 11 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** తమ కళాశాల ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఎంపిక అవ్వడం పట్ల కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హర్షం వ్యక్తం చేసారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో గతవారం నిర్వహించిన వి.టి.యస్. ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణ నియామకాలలో సి.యస్.ఈ. ఈ.సి.ఈ విభాగాల విద్యార్థులకు నిర్వహించిన ఎంపికలలో ప్రస్తుత తృతీయ సంవత్సర విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చి జూనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగాలు సాధించారని వారు తెలిపారు. కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం నుంచే నిర్వహించిన శిక్షణా తరగతులు ఇందుకు దోహదం చేశాయని వారు ఈ సందర్భంగా తెలియచేశారు.ప్రముఖ బహుళజాతి సంస్థ, ఐటి సర్వీసెస్ఐటి ప్రోవైడర్ కంపెనీ అయిన వి.టి.యస్. ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణాలో తమ కళాశాలనే ఎన్నుకున్నదని, చెనై కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ఈ సంస్థలో 11 మంది తమ విద్యార్థులు ఎంపిక అవ్వటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి అభినందనలు తెలియచేశారు. ఎంపిక అయిన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 8.5 లక్షలు అందుతుందని వారు తెలిపారు. సిస్కో, పై ఇన్ఫోకాం ఇంటర్న్షిప్ మరియు ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, టాస్క్ వంటి దిగ్గజ సంస్థల శిక్షణ తరగతులు తమ విద్యార్థులకు నిర్విరామంగా అందించటం వల్లనే ఈ విజియం సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు.

430 పై చిలుకు నియామకాలతో జిల్లాలోనే తమ కళాశాల అగ్రగామిగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. రానున్న రోజులలో ద్వితీయ సంత్సరం నుండే ఇంటర్న్షిప్స్ వర్క్ షాప్స్ నిర్వహించి విద్యార్థులను తీర్చి దిద్దుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.టి.యస్. ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ జి. రంజిత్ కుమార్, హెచ్. ఆర్. ఎగ్జిక్యూటివ్ ఆర్. కీర్తన, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు అభినందనలు





**సూర్య ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ (ఎన్ ఎచ్365 బిజీ) హైవే రాకపోకలకు ఖమ్మం నగరం శివారు దంసలాపురం వద్ద మార్గం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి రావడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని చింతకాని మండలం, దంసలాపురం, శ్రీరామ్ హిల్స్, అగ్రహారం, రామకృష్ణాపురం గాంధీనగర్ ప్రాంత వాసులు మరియు 16,17,18,19 డివిజన్ వాసులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నేషనల్ హైవే కి మార్గం ఏర్పాటుకోసం కృషి చేసినందుకు ప్రాంతవాసులు పూల మొక్కల అందించి అభినందనలు తెలిపారు.గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటి వాటికి అనుమతి లభించిన దాఖలాలు లేవనీ, మంత్రి తుమ్మల ,రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు రోడ్లు భవనాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో సత్సంబంధాలు,పరిచయాలు ఉన్న క్రమంలో ఈ రహదారి మార్గంలోకి ప్రవేశించేందుకు మార్గం లభించినట్లు అయిందన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాలకు వెళ్లే వాసులు ఇబ్బందులు ఎదుర్కోకుండా అతి తక్కువ సమయంలోనే సుదూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఈ మార్గం ద్వారా లభించనుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు సీతారామ ప్రాజెక్టు గానీ నేషనల్ హైవే కి సంబంధించిన పనులు వేగవంతం చేసి అతి తక్కువ కాలంలోనే అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల కోరిక అబిస్టాల మేరకే ప్రభుత్వం పని చేస్తుందని ఇందులో తను ప్రజల అవసరాలకు అవసరమయ్యే ప్రతి కార్యక్రమంలోనూ విజయవంతం చేసేందుకు తన వంతు పాత్ర అధికంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాదు రమేష్ రెడ్డి,కార్పొరేటర్లు కమర్తపు మురళి మేడారపు వెంకటేశ్వర్లు,మదూరి ప్రసాద్,ఆళ్ల నీరీష అంజిరెడ్డి, మందడపు బ్రహ్మారెడ్డి,మందడపు రామకృష్ణారెడ్డి,బెల్లం మనోహర్ తుపాకుల ఎలకొండ స్వామి,మందడపు మనోహర్, మందడపు వెంకటరామిరెడ్డి,తుపాకుల శ్రీను,బిజెపి నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి, దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, పిట్టల బ్రహ్మారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వారణాసిలో జరిగే చండీ యగంకు వెళ్లిన వేద పాఠశాల విద్యార్థులు



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా వారణాసి మహాక్షేత్రంలో సహస్ర చండి సహితి అతిరుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహామృత్యుంజయ సందర్భంగా వైరా లోని వేద పాఠశాల విద్యార్థులు బుధవారం వారణాసి వెళ్తున్న సందర్భంగా వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా యొక్క ప్రాముఖ్యతను వేద పాఠశాల విద్యార్థులు వారణాసిలో జరిగే త్యాగంలో చాటి చెప్పాలని వేద పండితులు దీవెనలు భక్తులకు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరావు , ట్రెజరర్ మరికంటి రాజగోపాల్, చింతోజు నాగేశ్వరావు, కొల్లా రాంబాబు రాము తదితరులు పాల్గొన్నారు.

## వైరా ప్రభుత్వజూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరించండి

### ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కి వినతిపత్రంఅందజేత



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరించాలని, బుధవారము వైరా ఎమ్మెల్యే శ్రీ మాళోత్ రాందాస్ నాయక్ కి వినతిపత్రం సమర్పించినట్లు, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం సత్యనారాయణ తెలిపారు. 1977 సంవత్సరంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో నిర్మించిన తరగతి గదులు ప్రస్తుతం శిథిలావస్థ చేరుకున్నాయని, ప్రస్తుతం 15 శాశ్వత తరగతి గదులు అవసరం ఉన్నదని తెలిపారు. వైరా చుట్టుపక్కల పదో తరగతి పాస్ అయిన బాలికలకు ఇంటర్మీడియట్ చదవడానికి హాస్టల్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని ,కళాశాలకు అనుబంధంగా బాలికల హాస్టల్ ఏర్పాటు చేయవలసిందిగా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. గౌరవ ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ గారు మాట్లాడుతూ, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఖచ్చితంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ గత స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## డ్రైవర్లను కాపాడాలి



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.వి.ఐ వి వెంకటరమణ కు సిఐటియు (ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) లను రద్దు చేయాలని ఇది డ్రైవర్లకు వివర నష్టం కలిగి స్తుందని దీంట్లో ఏదైనా ప్రమాదం జరిగితే ఏడేళ్ల జైలు శిక్ష పది లక్షల రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉంది కాబట్టి రద్దు చేయాలని, బుధవారం ఖమ్మం రవాణా శాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు అలాగే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు, 12000 రూపాయలు ఆర్థికంగా ఆదుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రమ్, జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్, ఉపాధ్యక్షులు రాందాస్, జిల్లా నాయకులు సాగరు, నాగేశ్వరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 14 స్కూళ్లలో నోటు పుస్తకాలు పంపిణి

### సప్తపది లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వితరణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి యం బంజరు ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని ప్రైమరీ, యుపియస్ స్కూల్స్ లలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణగా అందించారు. విఎం బంజరయుపియస్ స్కూల్, పెనుబల్లి రావిచెట్టు స్కూల్, పెనుబల్లి యస్సి కాలనీ లోని ప్రైమరి స్కూల్, గంగదేవిపాడు, బ్రహ్మాళ్ళకుంట పెరుమాళ్ళకుంట, తాళ్ళపెంట, టేకులపల్లి స్కూల్ లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ గావిమాచారు. మండలంలో మొత్తం 14 స్కూల్స్ లలో పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు నోటు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లయన్ యస్ కె అబ్దుల్ సలాం,



ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీ లయన్ మిట్టపల్లి శ్రీధర్ ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, పాస్ట్ ట్రెజరర్ లయన్ పొన్నగంటి వినాయక ప్రసాద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

### ఇది గొప్ప సువర్ణవకాశం
### తహసిల్దార్ పులి సాంబశివుడు





**కల్లూరు,సూర్య మేజర్ న్యూస్(జులై10):** మండల కేంద్రంలో చంద్రుపట్ల రోడ్డు లో టీజీఎమ్ గ్రౌండ్ నందు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో బుధవారం 20 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లను తాసిల్దార్ పులి సాంబశివుడు, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు, సిడిఏ కార్యదర్శి రెవ పి.ఎనోష్ కుమార్ పంపిణీ చేశారు. ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమం సిడిఏ సంస్థ కార్యదర్శి పి ఎనోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ పులి సాంబశివుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ నిరుపేదలకు ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశమని అందరు మీ కుటుంబంల అభివృద్ధి కొరకై వినియోగించుకోవాలని కోరారు. సంస్థ ద్వారా ప్రతి ఒక్కరు ఆరు నెలలపాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకొని మంచి నైపుణ్యత సంపాదించుకొని మీ కుటుంబంలను ఆర్థికంగా అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయలు విలువగల కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగిందని, ఇప్పటికీ మూడు బ్యాచ్ లకు శిక్షణ కార్యక్రమం పూర్తయ్యాయని తెలిపారు. ఈరోజు నాలుగో బ్యాచ్ ఉచిత శిక్షణ కార్యక్రమం ను తహసిల్దార్ సాంబశివుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిరుపేదలకు అందించడం ఎంతైనా అభి నందనియమని సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్ ను తాసిల్దార్ అభినందించారు. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ కార్యదర్శి ఎనోష్ కుమార్ మాట్లాడుతూ.... గత రెండు సంవత్సరాలుగా సిడిఏ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ని నడపడం జరుగుతుందని దీని ద్వారా ప్రతి బ్యాచ్ కి 20 మంది నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబ మహిళలు ఉపాధి పొందటం ద్వారా సంతోషిస్తున్నామని తెలియజేశారు. ఈరోజు నాలుగవ బ్యాచ్ కి శిక్షణ ప్రారంభించడం జరిగిందని ఈ శిక్షణ లో పాల్గొంటున్న మహిళలు శ్రద్ధగా నేర్చుకొని మంచి నైపుణ్య సంపాదించుకొని మీ కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని అప్పుడు సిడిఏ సంస్థ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా ఆదర్శంగా నిలుస్తుందని ఆ విధంగా మహిళలు అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రలీలఎనోష్ ,కాటేపల్లి రజనీకాంత్, మట్టూరి జనార్ధన్ ,పోట్రు కిరణ్,సేవకులు తెళ్లురి సంజీవరావు, సుందర్ రాజు, టి.సంసోన్, జి.జీవన్ కుమార్,ఆల్కహాలిక్స్ ఎనానిమస్ సభ్యులు,మహిళలు,పలువురు పాల్గొన్నారు.

## 4వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఖమ్మం అర్బన్ (మేజర్ న్యూస్ :** ఖమ్మం నగరం లోని 4 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యలో బాలాజీ నగర్ లో యశోద హాస్పిటల్, మలక్ పేట గుండెకు సంబంధించిన పరీక్షలు బీపీ షుగర్



శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేశారు. అంకురా ఆసుపత్రి వారు చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్లు మురళి నరేంద్ర ముస్తఫా డివిజన్ అధ్యక్షుడు ఈదర.నరేష్ , డివిజన్ కార్యదర్శి యాసీన్, ఏలూరి శ్రీనివాసరావు , మడికంటి.కృష్ణ ,బొల్లి రాములు,నాగ హుస్సేన్ , సందీప్ ప్రవీణ్ నరసింహ రాకేష్ ప్రసాద్ కిన్నెర రమేష్ , గోపి బాబు వెంకన్న నరేందర్ సుధాకర్ అక్బర్ జానీ సుమలత లక్ష్మి రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మానుకొండ శ్రీధర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**రఘునాథ పాలెం (మేజర్ న్యూస్)** రఘునాధపాలెం మండలం బాలపేటలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఖమ్మం మాజీ మార్కెట్ చైర్మన్ మనుకొండ రాధా కిషోర్ కుమారుడు మనుకొండ శ్రీధర్ ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ముఖ్య నాయకులు సాదు రమేష్ రెడ్డి , తుపాకుల ఎలగొండ స్వామి, కార్పొరేటర్ కమర్థపు మురళి తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా భూ సేకరణ పూర్తి చేయాలి





జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు లోగా భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఎక్స్ ప్రెస్ వే ఉత్తర భాగం, మంచిర్యాల-వరంగల్- ఖమ్మం- విజయవాడ ఎన్.హెచ్ 163జి, ఆర్మూర్ -జగిత్యాల -మంచిర్యాల ఎన్.హెచ్. 63 నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. మంచిర్యాల- వరంగల్- ఖమ్మం- విజయవాడ ఎన్.హెచ్. 163 జి జాతీయ రహదారి మన రాష్ట్రంలో దాదాపు 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, దీనికి సంబంధించి 1383 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1284 హెక్టార్ల భూమికి అవార్డు పాస్ చేశామని, 415 హెక్టార్ల భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించడం జరిగిందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్.హెచ్. 163 జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ అవార్డు పాస్ చేసి భూ బదలాయింపు జరగని సంబంధిత రైతులు, భూ యాజమాన్యంతో చర్చించి ఆర్బిట్రేషన్ కు వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. ఆర్బిట్రేషన్ ప్రక్రియలో జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేయాలని, గత 6 నెలల కాలంలో సంబంధిత భూ సేకరణ ప్రాంతాల్లో జరిగిన అత్యధిక విలువ లావాదేవీల డాక్యుమెంట్ లు ఆర్బిట్రేషన్ ద్వారా జారీ చేసే అవార్డులతో జత చేయాలని, జూలై నెలాఖరు నాటికి ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములు గుర్తించి అఫార్ స్టేషన్ ప్రారంభించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ట్రాఫిక్ ఎక్కువగా వున్న చాలా ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ లు ఏర్పాటులేదని, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ, నాగపూర్-అమరావతి రహదారికి కార్పొరేషన్ పరిధిలో భూములు కోల్పోతున్న వారికి సరైన పరిహారం అందించాలన్నారు. దంసలాపురం నగర ప్రవేశం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్లు ఇవ్వాలని, ఇందుకై నేషనల్ హైవే ద్వారా కావాల్సిన భూసేకరణ చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నాగపూర్-అమరావతి హైవే భూ సేకరణ సమస్యలు పరిష్కరించి, నెల రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు ఆగిన చోట భూములు కోల్పోతున్న వారితో చర్చించి, పనుల పూర్తికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మీనన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వెట్టి నుంచి విముక్తి కల్పించాలి

## సింగరేణి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 10)కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలని, వెట్టి నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికులు బుధవారం కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. కార్మికుల కొర్కెల దినం సందర్భంగా 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వం రంగ సంస్థలు సంరక్షించాలని, ఆసంఘటిత రంగ కార్మికులకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సామినేని నర్సింహరావు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలోనే కార్మికుల హక్కులను కాలరాస్తు వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. పంచాయతీ కార్మికుల 9 నెలల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఎస్‌కె.హుస్సెన్, బోళ్ల కొమరయ్య, ఎం.స్వరాపరాణి, అజ్మీర సుక్యా, రాంబాబు,మాలోత్ పాప్య, ఆదెర్ల గౌతమ్, ఏ.శ్రీరాములు,మంగ,సుల్తాన, వెంకటేశ్, జే.స్వాతి, బీ.అచ్చమ్మ తదితరులు పాల్గన్నారు.

# బోడా శ్రావణ్ మాతృమూర్తికి దయాకర్ రెడ్డి నివాళి



**ఖమ్మం,సూర్య బ్యూరో :** కాంగ్రెస్ నాయకులు బోడా శ్రావణ్ మాతృమూర్తి గుండెపోటుతో హఠాన్మరణం చెందగా మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం నివాళులర్పించారు. నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బోడా శ్రావణ్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి వెంట షేక్ ఇమామ్, ఉమ్మినేని కృష్ణ, ఎయిర్టెల్ నర్సింహారావు, యువ గోపి తదితరులు ఉన్నారు.

# తలసేమియాపై సంకల్ప పోరాడుతోంది

**అన్ని విధాలుగా అండగా ఉంటాం**

**వ్యాధిగ్రస్తులను నార్మల్‌గానే చూడాలి**

**సమాజంలో ఈ వ్యాధిపై అవగాహన పెరిగింది**

**ఈ వ్యాధితో బాధపడుతున్న వారు అనేక రంగాల్లో రాణిస్తున్నారు**

**అటవీశాఖాధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తలసేమియా వ్యాధి సోకిన పిల్లల భవిష్యత్తు కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఎంతగానో పాటు పడుతోందని అటవీశాఖాధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్ అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని సంస్థ కార్యాలయంలో తలసేమియా చిన్నారులకు బ్యాగ్‌లు, నోట్‌బుక్స్, మందులు, ఇతర సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్‌సింగ్ మాట్లాడుతూ తాను 2016లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసే సమయంలోనే తలసేమియా వ్యాధిపై ఒక అవగాహన వచ్చిందని తెలిపారు. తాను రాయాల్సిన పరీక్షలకు సంబంధించి సైన్స్, బయలాజికల్ సబ్జెక్ట్‌ల్లో తలసేమియా వ్యాధి గురించి ఉన్నదని పేర్కొన్నారు. తలసేమియా వ్యాధి ఉంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువ అవుతుందని, దీంతో ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. మన దేశంలో ఈ వ్యాధి చాలామందికి ఉందని, అలాగే యూ.కే, అమెరికాల్లో కూడా ఉందన్నారు. అయితే గతంలో ఈ వ్యాధిపై అంతగా అవగాహన లేదని, ఎవరికైనా తలసేమియా ఉంటే తల్లి ద్వారానే సంక్రమించిందని నిందించేవారన్నారు. అన్ని రీసెర్చ్‌లు అయిన తర్వాత ఇందుకు గల కారణాలు కనుగొన్నారన్నారు. ఈ వ్యాధి ఉన్న అనేకమంది పెద్ద పెద్ద రంగాల్లో రాణించారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సినీనటుడు అమితాబ్ బచ్చన్‌కు, టెన్నిస్ ప్లేయర్ పీట్ సంప్రాస్‌కు తలసేమియా కారియర్ (మైనర్) లని తెలిపారు. తలసేమియాలో మైనర్, మేజర్ అనే రెండు రకాలున్నాయని, మైనర్ ఉంటే ఏ ఇబ్బంది ఉండదన్నారు. అయితే పెళ్లి ముందు టెస్ట్ చేయిస్తే సరిపోతుందని తెలిపారు. తలసేమియా ఉన్న అమితాబ్ బచ్చన్ కుటుంబంలో అభిషేక్ బచ్చన్‌కు, ఇతర సభ్యులకు తలసేమియా రాలేదన్నారు. ఎందుకంటే ఆయన భార్య జయబచ్చన్‌కు లేకపోవడంతో ఆ వ్యాధి కుటుంబంలో రాలేదని వివరించారు. ఖమ్మం పెద్ద జిల్లా అని, ఇక్కడ 15 లక్షల వరకు జనాభా ఉన్నారన్నారు. తలసేమియా వ్యాధి గురించి కలెక్టర్, డీఎంహెచ్ఓలతో మాట్లాడతానని, అలాగే సింగరేణి వంటి కంపెనీలతో మాట్లాడి తలసేమియా వ్యాధితో బాధపడే పిల్లలకు అండగా ఉండేలా చూస్తామన్నారు. తలసేమియా పిల్లలకు సేవ చేయడంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ అద్భుతంగా పనిచేస్తోందని కొనియాడారు. అయితే వ్యాధిగ్రస్తులైన పిల్లలతో అందరూ కలిసిపోవాలని, వారితో నార్మల్‌గానే మాట్లాడాలని, వారి వ్యాధిని గుర్తు చేసేలా ప్రవర్తించవద్దన్నారు. వారు ఆటలు, పాటల పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. అటవీశాఖ తరుపున రక్తదాన శిబిరం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్ వితరణగా అందజేసిన భాగ్య, మమత, అనురాధలకు సంస్థ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, ఎఫ్ఆర్‌వో బెల్లం రాధిక, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, సభ్యులు ఉదయ్‌భాస్కర్, అనిత, ఉపేందర్,రాము తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి గ్రామంలో ప్రధాన కూడళ్లలో బల్లాలు ఏర్పాటు చేసిన (టోనీ) వీర ప్రతాప్..

## సింగరేణిలో ఘనంగా మేదరి వెంకటేశ్వర్లు జయంతి ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 10) మండల కాంగ్రెస్ నాయకులు మేదరి వెంకటేశ్వర్లు జయంతిని బుధవారం కారేపల్లిలో నిర్వహించారు. మేదరి వెంకటేశ్వర్లు జయంతిని పురష్కరించుకోని ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు కారేపల్లి ప్రదాన కూడళ్లలో ప్రజల సౌకర్యార్ధం బల్లాలను వితరణ చేశారు. వాటిని కూడళ్లలో ఏర్పాటు చేశారు. అంతకు ముందు మేదరి వెంకటేశ్వర్లు స్మృతి చిహ్నం వద్ద నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా మేదరి వీరప్రతాఫ్ మాట్లాడుతూ సమాజ సేవను తన తండ్రి మేదరి వెంకటేశ్వర్లు ఆదర్శంగా తీసుకొని చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవను చేస్తానన్నారు.ఈకార్యక్రమంలో మేదరి వెంకటేశ్వంర్లు సతీమణి మేదరి ఎలిజబెత్ రాణి, కుమారులు టోనీ, రాజా, సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్,కాంగ్రెస్ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్,వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దారావత్ వినోద్‌కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్,నాయకులు ఎండీ.హనీఫ్, మజీద్‌పాషా, షఫీ, నాగవెల్లి ప్రభాకర్, సైదుసు, మేదరి సుధాకర్, గుగులోత్ శంకర్, పిట్టల నాగరాజు, మేకతల సతీష్, కన్నె సూరి, కైఫ్ పాల్గొన్నారు.

# సురేష్ కుటుంబానికి చేయూత



**-అందించినపట్టణ ప్రముఖులు, ప్రజా సేవకులు లయన్ మాధవరెడ్డి....**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–హై షుగర్ వల్ల పూర్తిగా చూపు కోల్పోయిన భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీకి చెందిన సురేష్ కుటుంబాన్ని ప్రముఖ సంఘ సేవకులు లయన్ మాధవరెడ్డి బుధవారం పరామర్శించారు. అనంతరం భద్రాచలం పట్టణ ప్రముఖులు ప్రజా సేవకులు ఎవరికి బాధ వచ్చినా వెంటనే స్పందించి, నేను ఉన్నాను అంటు కష్టాల్లో ఉన్న నిరు పేదలకు సహాయం అందించే లయన్ మాధవ రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సురేష్ హై షుగర్ షుగర్ వ్యాధితో చూపు కోల్పోయి మంచాన పడటం ఎంతో బాధాకరమని అన్నారు. అనారోగ్యానికి గురైన సురేష్ కుటుంబం, పడుతున్న ఇబ్బంది ఆయన చూసి తన పిల్లల చదువులు, డిగ్రీ చదువుతున్న కుమారుడికి ప్రైవేటు సంస్థల ఉద్యోగం ఇప్పించాలని కోరగా వెంటనే పెద్దమనసుతో స్పందించిన ప్రముఖ సంఘ సేవకులు లయన్ మాధవ రెడ్డి సురేష్ పిల్లలకు చదువుకోవడానికి ఫీజు, డిగ్రీ చదువుకున్న కుమారుడికి ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం, కుమార్తెకు ఫీజు కట్టడానికి ఆయన ముందుకు ఇచ్చారు. ఈ సందర్భంగా సురేష్ కుటుంబం వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి వెంట ధరణి ఫౌండేషన్ బాధ్యులు చైతన్య, పోతుగంటి బాలకృష్ణ, పాల్గొన్నారు.

## ఎస్సై చీమ నాయక్ మృతికి కన్నీటి వీడ్కోలు పలికిన తోటి సిబ్బంది



దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్)– బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన స్థానిక అదనపు ఎస్సై చీమనాయక్ మృతదేహానికి ఆయనతో పని చేస్తున్న సిబ్బంది అశ్రు నివాళులర్పిస్తూ కన్నీటితో అంతిమ వీడ్కోలు పలికారు. ఎస్ఐ చీమ నాయక్ హఠాన్మరణాన్ని జీర్ణించుకోలేని సిబ్బంది మనోవేదనకు గురయ్యారు. నిత్యం ఆయనతో పాటే ఉంటూ విధి నిర్వహణలో రాజీలేని పోలీస్ అధికారిగా ప్రజల చేత సీమా సార్ అని పిలిపించుకునే వారి అధికారి హఠాత్తుగా కనుమరుగైపోవడం సిబ్బందిని కలిసి వేసింది. ఈ క్రమంలోనే చీమ నాయక్ మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపిస్తూ సీమా సార్ ఆఖరి మజిలీలో.. అంతిమ వీడ్కోలు పలికారు.

## దమ్మపేట అదనపు ఎస్సై చీమ నాయక్ గుండెపోటుతో మృతి

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే...**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –స్థానిక పోలీస్ స్టేషన్‌లో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చీమ నాయక్ బుధవారం ఉదయం ఖమ్మంలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. ఛాతీలో నొప్పి గా ఉందని కుటుంబ సభ్యులకు తెలపగా ఆసుపత్రికి తరలించే క్రమంలోనే తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే ఎస్సై మరణ వార్తను తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ వెంటనే ఖమ్మంకు బయలుదేరి ఎస్సై చీమ నాయక్ భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులు ధైర్యం వీడకుండా మనో ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ సోయం ప్రసాద్, రాజేష్, తదితరులు ఉన్నారు.



## కేఎల్ఆర్ విద్యాసంస్థలచే ప్రెస్‌క్లబ్‌కు కుర్చీలు, సౌండ్ సిస్టం వితరణ



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – కేఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ కే లక్ష్మా రెడ్డి జయంతిని పురస్కరించుకొని కే ఎల్ ఆర్ విద్యాసంస్థల యాజ మాన్యం రూ 1లక్షవిలువ చేసే సౌండ్ సిస్టం, ఆఫీస్ చైర్స్ , టేబుల్, ఇతర కుర్చీలను పాల్వంచ ప్రెస్‌క్లబ్‌కు బుధవారం అందజేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈ ఫర్నిచర్‌కు రిబ్బన్ కట్ చేసి విద్యాసంస్థల పర్సన్ నాగమణి, డైరెక్టర్లు సిద్ధార్థ రెడ్డి, సింధు, మురళీ ప్రసాద్, కాశీ విశ్వనాథంలు అందజేశారు. ప్రెస్‌క్లబ్‌కు ఏ అవసరం ఉన్నా తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా యాజమాన్యం పేర్కొన్నారు. విద్యాసంస్థల వ్యవస్థాపకులు లక్ష్మా రెడ్డికి ప్రెస్‌తో ఎంతో సన్నిహిత సంబంధాలు ఉండేవని అదే స్ఫూర్తితో సంస్థలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల కొండలరావు, షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు ఆర్ సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు పి వెంకటనారాయణ, కోశాధికారి ఎంఏ రజాక్, గౌరవ సలహాదారులు చంద్ర నరసింహారావు, ఎండి జైనుల్లా బుద్దిన్, అనుములగుర్తి అబ్బురామ్, వై శ్రీనివాసరావు, ఎం జగదీష్, తోట రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, పోటు పుల్లారావు, జి వీరభద్రం, దారా శ్రీనివాసరావు, పవన్‌కుమార్, అల్లాడ రమేష్, నందిరాజు, వెంగళరావు, ముత్యాల శేఖర్, టెన్ టీవీ రమేష్, కొప్పుల రవీందర్, నజీర్, తలారి రవి, బర్ల వెంకటరావు, మస్నా శ్రీను, శనగ రామచందర్‌రావు, కూరపాటి దాసు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## హెర్బల్ వైద్యురాలు కొనకళ్ళ సుధారాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని నాచారం, రాళ్ల బంజర, ముకుందాపురం, తొట్టి పంపు, గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 84 మంది విద్యార్థిని విద్యార్థులకు సత్తుపల్లి పట్టణంలో పలు రకాల మొండి వ్యాధుల వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, డాక్టర్ కొనకళ్ళ సుధారాణిఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్సులు బుధవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు సుధా కొనకళ్ల మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చదువులలో రాణించి రాబోవు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలోనే విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పుట్టిన ఊరుకు.. కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మమతాలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట. సూర్య (మేజర్ న్యూస్) – డెంగ్యూ జ్వరంతో ఐదు రోజుల క్రితం మమతా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే జారే కార్యాలయ సిసి జారే విజయ్ కుమారుడు అద్వైత్ నిరీక్షణ్ దొర ను అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్నారి ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిరంజీవి నిరీక్షణ్ దొర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారిని పరామర్శించిన వారిలో ఎంపీపీ సోయం ప్రసాద్, రవికుమార్, తదితరులు ఉన్నారు.



# హెూరెత్తిన హెడ్డాఫీసు

**-బొగ్గుగనుల ప్రైవేటీకరణపై భగ్గుమన్న శ్రామిక సంఘాలు**
**- వేలం ప్రక్రియను నిలిపివేయకుంటే కోల్బెల్ట్ ప్రాంతాలను స్తంభింప చేస్తాం**
**- సింగరేణి సంస్థ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలి**
**- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కే సాబీర్ పాషా**




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- బొగ్గు బ్లాకుల ప్రైవేటీకర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన సింగరేణి హెడ్డాఫీసు ధర్నా హెూరెత్తింది. ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాలు, విపక్ష పార్టీలు నిర్వహిస్తున్న దశలవారీ ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కేంద్ర నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్రం తీసుకున్న బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ నిర్ణయం తెలంగాణలోని సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగమేనని అన్నారు. బొగ్గు ఉత్పత్తిలో వందేళ్లకుపైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులను కేటాయించాల్సిన కేంద్రం అదానీ,అంబానీ లాంటి మిత్రులతో కుమ్మక్కై జాతీయ సంపదను దోచిపెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణలోని బగ్గు గనులు ప్రైవేటీకరిస్తే సింగరేణి ప్రాంతాలకు మనుగడ ఉండదని, కార్మికుల హక్కులు హరించుకుపోవడంతోపాటు తొలగింపు ప్రక్రియను వేగవంతం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ లేని తెలంగాణను చూడలేమని, సింగరేణి కార్మికుల ఉద్యమం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పాటైందని అలాంటి సింగరేణిని లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేంద్రం నిర్ణయంతో సింగరేణి కార్మికులు ఆందోలకు గురి అవుతున్నారని వీరికి కోల్ బెల్ట్ ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎంపీలు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భేషరతుగా సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులను అప్పగించాలని లేనిపక్షంలో కోల్ బెల్ట్ ప్రాంతాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు నరాటి ప్రసాద్, ఇజ్జగిరి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, యాకూబ్ షావలి, జాటోత్ కృష్ణ, వీరన్న తదితరులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు, వంగ వెంకట్, రమణమూర్తి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జె గట్టయ్య, కిష్టాఫర్, భూక్యా దస్రు, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, సీఐటీయూ నాయకులు రాజారామ్, ఇఫ్టూ నాయకు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గురుకులంలో విజయవంతంగా స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్



భద్రాచలం,సూర్య (మేజర్న్యూస్) - ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కాలేజ్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు రెండవ స్పాట్ కౌన్సిలింగ్ బుధవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశానుసారం ఆర్.సి.ఓ తుమికి వెంకటేశ్వర రాజు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పారదర్శకంగా సీట్లు భర్తీ కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలికలకు మొత్తం 127 సీట్లకు గాను 81 సీట్లు,అదేవిధంగా బాలురకు 386 సీట్ల గాను 46 సీట్లు ఈ కౌన్సిలింగ్లో భర్తీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఓ తుమికి వెంకటేశ్వర రాజ్, కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ హరి సింగ్, దమ్మపేట ప్రిన్సిపాల్ జాను నాయక్,గుండాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, మణుగూరు ప్రిన్సిపాల్ పద్మావతి, భద్రాచలం ప్రిన్సిపాల్ ఎం దేవదాసు ,అన్నపరెడ్డిపల్లి కాలేజీ ప్రిన్సిపాల్ రాణి, కొత్తగూడెం ప్రిన్సిపాల్ ఉమా చౌహన్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, వివిధ కళాశాలల లెక్చరర్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేసి కనీస వేతనం ఇవ్వాలి




**- సిఐటియు ఆధ్వర్యంలో ఆశాల నిరసన**

చంద్రుగొండ, సూర్య(మేజర్న్యూస్)-ఆశా కార్యకర్తలకు నిర్వహిస్తానన్న పరీక్షలను రద్దుచేసి,కనీస వేతనాలు ఇవ్వాలంటూ ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు సిఐటియు కార్యాలయం నుండి రెవిన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ ఎల్ ప్రసన్నకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు రామడుగు వెంకటాచారి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఎంతో మంది ఉద్యోగులను, కార్మికులను, రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికుల పక్షాన పోరాడాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేడు రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన తెలుపడం జరిగిందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ ఆపాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ని రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్లను వేలం వేయడానికి నిలుపుదల చేయాలన్నారు. సింగరేణికే నేరుగా గనులు కేటాయించాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలని, కనీసం వేతనం అమలు చేయాలని, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏ, వైద్య, ఆరోగ్య, రంగంతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు రుక్మిణి, సిపిఎం మండల కమిటీ సభ్యులు పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ తోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సైన్స్ తోనే సాధ్యమైందని సైన్స్ పై విద్యార్థులు ఎక్కువ ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఎఫ్ఎల్ఓడబ్లు( ఫ్లో) సంస్థ బృందం చే సైన్స్ విభాగం అధ్యాపకులు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లోని 8,9,10, ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ సంస్థ సీఈవో మధులాష్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన వరవడిని పెంచుకోవాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆధునిక పరిజ్ఞానంతో పరిశోధనలు చేసి కొత్త కొత్త విషయాలు కనిపెట్టవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ ప్రాముఖ్యత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు శిక్షణా తరగతులు నిర్వహించుతుందని, ఆ కార్యక్రమాన్ని అశ్వరావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, మండల పంచాయతి రాజ్ అధికారి సబ్నా, గురుకులాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫ్లో సంస్థ బృందం పవన్ కుమార్, రోహిత్, సాయి వర్ధన్, చైత్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, దుబ్బాకుల రాము, దోసపాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మండల అధికారికి వినతి పత్రం అందజేసిన బిజెపి మండల కమిటీ



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-భారతీయ జనతా పార్టీ భద్రాచలం కిసాన్ మోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మండల అధికారికి వినతి పత్రం ఐదు డిమాండ్స్ పై ఇవ్వటం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయటాన్ని బిజెపి కిసాన్ మోర్చా తీవ్రంగా నిరసిస్తుంది. ఇది యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని బిజెపి భావిస్తుంది. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ 2 లక్షల వ్యవసాయ రుణాన్ని తక్షణం మాఫీ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్. ర బి. కలుపుకొని రూ 15 వేల ఆర్థిక తోడ్పాటును అందించాలి. కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి రూ 15 వేలు ఆర్థిక సహకారం అందించాలి. వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి రూ 12వేలు సంవత్సరానికి వెంటనే అమలు చేయాలి. తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన వెంటనే అమలు చేయాలి. వెంటనే ఈ ప్రభుత్వం స్పందించకపోతే రైతులు తరపున ఉద్యమానికి సిద్ధంగా ఉంది. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు. మండల అధ్యక్షులు మునిసెట్టి రామ్మోహన్రావు. సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు. సుంకర మోహన్ కృష్ణ. మండల ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న. ముత్యాల శ్రీనివాస్. కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి. గడ్డం శ్రీహరి. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు. దేవరపల్లి వెంకటేశ్వర్లు. మండల ఉపాధ్యక్షులు. సూరత్ సుదర్శన్. మండల కార్యదర్శిలు. కెల్లా అప్పారావు. షేర్ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# పోలిట్ బ్యూరో సమావేశంలో పాల్గొన్న ఇల్లందు టిడిపి నేతలు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వారావు పేట నియోజకవర్గం ములకలపల్లిలో జరిగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ వంశీ, టీయన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న , శ్యామ్ పొదిల పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఏమ్మెల్యే బక్కని నరసింహులు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు.తెలుగుదేశం పార్టీ రానున్న కాలంలో బలమైన శక్తిగా తెలంగాణ రాష్ట్రంలో ఎదుగుతుందని, తెలుగుదేశం పార్టీని ప్రతి గ్రామం నుండి పార్టీ నిర్మాణం చేస్తామన్నారు. చంద్రబాబు ాయుడు ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రంలో బలోపేతం అవుతుందని, ఈ తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్నా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్దే కనపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్టి రామారావు, చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అనంతరం ప్రత్యేకంగా ఆయన ఇల్లందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గానికి సంబంధించి పలు అంశాల పై ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ మరి కొంతమంది సీనియర్ నాయకులతో చర్చించారు. పార్టీ పరిస్థితులు, బలోపేతం, వాటి పై కులం కుశంగా ముద్రగడ వంశీ తో వారు మాట్లాడి ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ ఎదుగుదలపై పలు సూచనలు చేశారు.

# అంగన్వాడీ కేంద్రానికి మరుగుదొడ్డి నిర్మాణం





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని గట్టుమల్ల పంచాయతీలో ఉన్న గంగమ్మ కాలనీ అంగన్వాడీ కేంద్రానికి కొల్లి ఫౌండేషన్ వారి సహకారంతో రూ. 35వేలు వ్యయంతో మరుగుదొడ్డి నిర్మాణాన్ని చేపట్టారు. బుధవారం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్పన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టామని అందులో భాగంగానే అటవి ప్రాంతంలో జీవిస్తున్న అంగన్వాడి పిల్లలకు ఫౌండేషన్ పూర్తిస్థాయిలో చేయూత ఇస్తుందని తెలిపారు. గోత్తి కోయ పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఎంతో అవసరంగా ఉన్న మరుగుదొడ్డి నిర్మాణాన్ని చేపట్టటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిన్నారులు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనని ఘనంగా సన్మానించారు. అక్కడ పనిచేసే టీచర్లు వలస కూలీలు, కొంగర, కొల్లి ఫౌండేషన్ దాతృత్వానికి, సహకారం అందించిన లగడపాటి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బానోతు జ్యోతి, వివేకానంద యూత్ సభ్యులు లగడపాటి రమేష్ చంద్, గ్రామస్తులు మడకం సోని తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా దిండిగల జన్మదిన వేడుకలు

**– అరుణాచలం (తమిళనాడు) లో అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసిన దిండిగల**







ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ ఉద్యమ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ జన్మదిన వేడుకలను అభిమానులు బుధవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు కేక్ కట్ చేసి రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపట్టారు. జన్మదినం సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సిలువే రి సత్యనారాయణ, టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎడి జాఫర్ ఖాన్, యువజన నాయకులు పాలడుగు రాజశేఖర్, మహిళ కౌన్సిలర్లు తోట లలిత శారద, మాజీ కౌన్సిలర్ ఎర్రవల్లి కృష్ణయ్య, కౌన్సిలర్ సామల మాధవి, నాయకులు రవితేజ, హరిప్రసాద్, ఆదూరి రవి, మహబూబ్, భవాని, యూత్ నాయకులు మునిగంటి శివ, పి ఎస్ ఆర్, పాలడుగు రాజశేఖర్, పట్టణ కార్యదర్శి లలిత్, శాతాల హరీష్, రాచపల్లి శీను, పటాన్, మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, గోపాల్, జనార్ధన్, షేక్ చాంద్ పాషా,పవన్, శ్రీకాంత్, శ్రీకాంత్ యాదవ్, సునీల్, శివా తదితరులు పాల్గొన్నారు.

**-అరుణాచలంలో**

తమిళనాడులోని అరుణాచలం దేవస్థానంలో దిండిగల రాజేందర్ అభిమానులు తో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇటీవల దిండిగల రాజేందర్ తన అభిమానుల తో కలిసి తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యంలో అరుణాచలం దేవస్థానంలో అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ చెరుకుపల్లి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, పెండ్యాల కృష్ణ, దేరంగుల పోశం, ప్రచార కార్యదర్శి గిన్నారపు రాజేష్, గి న్నారపు మహేందర్, కూరపాటి రవీందర్, బాబు, నరేష్ లోత్ ,బెల్లంకొండ శీను, వేణు, పాపారావు తదితరులు ఉన్నారు.

# కిన్నెరసాని ఏడుమెలికల వాగు పై హై లెవెల్ వంతెన నిర్మించాలి

**-ఎమ్మెల్యే పాయం కి జడ్పిటిసి రామక్క విజ్ఞప్తి**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని కోడవటంచ సమీపంలోని కిన్నెరసాని(ఏడు మెలికల వాగు)పై హై లెవెల్ వంతెన నిర్మించాలని, కోడవటంచ ఏడు మెలికల వాగు చెక్ డ్యాం పై వేసిన ఇసుక మేటలు తొలగించాలని గుండాల జెడ్పిటిసి వాగబోయిన రామక్క బుధవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వాగబోయిన రామక్క మాట్లాడుతూ వర్షాకాలం వస్తే కోడవటంచ, పాల గూడెం,నాగారం గ్రామాల ప్రజల కష్టాలు వర్ణనాతీతం అని కోడవటంచ గ్రామంలో జిసిసి ద్వారా రేషన్షాపు ఏర్పాటు చేయాలని, అలాగే హెల్త్ సబ్ సెంటర్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడవటంచ పాలగుడెం,నాగారం గ్రామస్తులు, పటేల్ ఈసం యానయ్య, కొట్టెం రామస్వామి, పర్శక రవి, కొట్టెం తిరుపతయ్య, ఇసం మల్లయ్య, కొట్టం లక్ష్మీనరసు, చీమల వసంతరావు, ఇసం రామచంద్రు, మోకాళ్ళ సుధాకర్, ఇసం అనిల్, మోకాళ్ళ ఉపేందర్, చీమల నవీన్, ఇసం ఆనంద్, ఇసం అప్పారావు,ఈ సం లక్ష్మి, ఇసం పూలమ్మ, చీమల నాగమణి, చీమల కవిత, ఈసం యశోద, చీమల సుశీల, కొమరం చంద్రమ్మ, ఇసం జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్**

అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్న్యూస్)- వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ అన్నారు. మండల పరిధిలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి సందర్శించి పలు రిజిస్టర్ లను, ఓపి, రక్త పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఫీవర్ సర్వే, డ్రైడే, కార్యక్రమాలు నిరంతరం చేయాలని, ఫీవర్ సర్వే బట్టి గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశు భ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట డిఐఓ డాక్టర్ బాలాజీ పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ చైతన్య, పీహెచ్సీ వైద్యాధికారులు ప్రియాంక, తన్మై, సిబ్బంది, ఉన్నారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి






**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)- విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. విద్యాశాఖ శిక్షణ మందిరం, పాత కొత్తగూడెంలో జరిగిన జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించటం, తద్వారా విద్యార్థులను సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడం గురువుల బాధ్యత అని తెలియజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో భేషజాలకు పోకుండా తక్కువ ఖర్చుతో పిల్లలకు సకల సదుపాయాలను ఎలా కలుగజేయవచ్చు ఉదాహరణతో సహా వివరించారు. అదేవిధంగా వనమహోత్సవంలో భాగంగా పాఠశాలల్లో తప్పనిసరిగా చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ మొక్కలను తప్పనిసరిగా నాటాలని అదేవిధంగా వివిధ పూల మొక్కలతో ఫ్లవర్ బెడ్స్ తయారు చేయాలని సూచించారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం వర్క్ షీట్స్ అందించనున్నట్లుగా తెలిపారు. ఈ వర్క్ షీట్స్ను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలచే సమర్థవంతంగా వినియోగింప చేసి పిల్లలలో విద్యా ప్రమాణాల పెంపుతూ కృషి చేయాలని తద్వారా జిల్లాను విద్యాపరంగా ఉన్నత స్థానంలో నిలపాలని తెలిపారు. ఉదయం జరిగిన సమావేశంలో జిల్లా ఎడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విద్యాచందన గారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో గొప్ప పురోగతి సాధించామని, ఇదే స్ఫూర్తితో మిగిలిన పాఠశాలల్లో కూడా పనులను పూర్తిచేయాలని ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించిన ఆయా పాఠశాల కమిటీలకు అందజేశామని తెలియజేశారు. వనమహోత్సవంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారి సూచనలు మేరకు అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటాలని తెలియజేశారు. పిల్లలకు ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయడానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో సాంకేతిక పరమైన సమస్యలకు వాటికి సంబంధించిన అంశాలను జిల్లా రహదారులు మరియు భవనాల శాఖ ఈ.ఈ గారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజశేఖర్, కమ్యూనిటీ మొదలైజేషన్ అధికారి ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్, బాలిక విద్య కోఆర్డినేటర్ కే అన్నామని, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్ మాధవరావు, సమగ్ర శిక్ష ఫైనాన్స్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్ రావు, జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, మండల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణకోటికి చెట్లే జీవనాధారం-కమటం

**ఇంటి ఇంటికి మొక్కల పంపిణీ**



అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) - మొండికుంటలో తెలంగాణ ప్రభుత్వం యజ్ఞంలా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొండికుంట గ్రామ పంచాయితీలో ఇంటి ఇంటికి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎంపిటిసి కమటం నరేష్ ప్రారంభించారు. ప్రతి ఇంటికి జామ, నిమ్మ, ఉసిరి, కానుగ, మందారం, మునగ ఒక్కొక్క చెట్టు చొప్పున ప్రతి ఇంటికి 6 చెట్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, పంచాయితీ పారిశుద్ధ్య వర్కర్స్ పాల్గొన్నారు.

# బ్లాక్‌మెయిలర్ జీవన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**- పోలీసులను ఆశ్రయించిన మాతంగి రాజేష్**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) - మలియాల జీవన్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షల్లో డబ్బులు దండుకొని తనను బ్లాక్‌మెయిల్ చేయడమే కాకుండా ఆయన చేసిన మోసాలను తనపై మోపి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మాతంగి రాజేష్‌చరణ్ అనే వ్యక్తి చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను నరేంద్ర ఫౌండేషన్‌ను గత ఏడాది ఫిబ్రవరి, 18 వ తేదీ నుండి అధికారికంగా స్వాధీనం చేసుకొని ఆ సంస్థలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. తాను ఆ సంస్థను స్వాధీనం చేసుకోక ముందు జీవన్ అనే వ్యక్తి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎనిమిది మంది అభ్యర్థుల నుండి నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేయించి పెద్దఎత్తున డబ్బులు తీసుకున్నాడని పేర్కొన్నారు. ఆ ఎనిమిది మందికి తానే బాధ్యుడినని మాయమాటలు చెప్పి వారిని తన పైకి ఉసిగొలుపుతున్నాడని తనను ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని రాజేష్‌చరణ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జీవన్ ఇటీవల కాలంలో ఒక ఛానల్‌లో తాను చేరానని నా వద్ద మీడియా పవర్ ఉందని ప్రతిరోజు బెదిరిస్తూ వేదింపులకు గురిచేశాడని అంతేకాకుండా దళితుడిని అయిన తనను మానసికంగా, బెదిరింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. ఇదిలా ఉండగా తనకు మెసెజ్‌లు, ఫోన్‌లు చేస్తున్నడని తాను చేసే సంస్థ నకిలీది అని కొత్తగా ఉద్యోగాల్లో జాయిన్ అయిన వారికి మాయమాటలు చెప్పి నమ్మబలికిస్తున్నాడన్నారు. ఇప్పటి వరకు ఈ సంస్థను తీసుకున్న తర్వాత ఎలాంటి అవకతవకలకు పోలేదని రిక్రూట్‌మెంట్ చేసుకున్న ప్రతి అభ్యర్థి తమ ఉద్యోగాలను చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలను చేస్తున్న జీవన్ అనే వ్యక్తిపై చుంచుపల్లి పోలీసులు తగిన చర్యలు తీసుకొని దళితుడినైన తనకు న్యాయం చేయాలని ఎస్‌హెచ్‌కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.

# పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేసిన భద్రాచలం డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్‌కుమార్

అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)- అశ్వాపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న వివిధ పారిశుధ్య కార్యక్రమాలను భద్రాచలం డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ సెగ్రిగేషన్ షెడ్డులో తడి, పొడి చెత్త వేరు చేసే విధానం, కంపోస్ట్ తయారీ, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయించడం, ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి వారి స్థలాల్లో ఉన్నటువంటి నిల్వ నీరుని జెసిబితో కచ్చా డ్రైన్లు తీయించి నీటిని స్వయంగా దగ్గరుండి తీసివేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ భూక్య శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి సగ్గుర్తి కృష్ణచైతన్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారే

**- పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సూచన...**



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని సంత బజార్‌లో ఉన్న గిరిజన బాలుర వసతి గృహాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈ నెల 9 వ తేదీరాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్నటువంటి విద్యార్థుల డార్మెంటును పరిశీలించారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. చదువులు పట్ల శ్రద్ధ వహించి ప్రతి తరగతిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. హాస్టల్ ప్రాంగణంలో ఉన్న అపరిశుభ్రతను చూసి ఆగ్రహించారు. ప్రాంగణాన్ని పారిశుద్ధ్యంలో ఉంచాలని వర్షాకాలం తరుణం కాబట్టి విష జ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ నాగభూషణానికి సూచించారు. విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యమన్నారు. ఈ క్రమంలోనే త్వరలోనే మరొక మారు వసతి గృహాన్ని సందర్శిస్తానని అప్పటిలోగా పూర్తి పారిశుధ్యంతో హాస్టల్ ఉండాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, చిన్నశెట్టి గోపి, మడకం రాజేష్, తదితరులు ఉన్నారు.

# డిఎస్సి పరీక్షను 3 నెలల పాటు వాయిదా వేయాలి

**- డిఎస్సీ అభ్యర్థుల ఆందోళన ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి**

**- నోటిఫికేషన్లు ఇచ్చి హుటాహుటిన పరీక్షలు పెడితే నిరుద్యోగులు ఎలా రాస్తారు...**

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం**

భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్) - రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులు చేస్తున్న ఆందోళన పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం తక్షణమే డిఎస్సీ పరీక్షలు 3 నెలల పాటు వాయిదా వేయాలని టిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానెం రామకృష్ణ అన్నారు..బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం, బిఆర్.ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ, నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వ%శీ% ఆడుకుంటుందని టేట్ ఎగ్జామ్ రాసిన మూడు నెలల సమయం లేకుండా డీఎస్సీ ఎగ్జామ్ ఎలా రాస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ఇచ్చి హడావుడిన పరీక్షలు పెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం ప్రభుత్వము చేస్తుందని దీనివల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఉపయోగాలు ఉండవని నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అకోజు సునీల్ కుమార్, కాపుల సూరిబాబు, ఐనాల రామకృష్ణ, నర్శింహులు, చిట్టిమల్ల అనిల్, రమేష్, వెంకట్రావ్, రంజిత్. శ్రీరాములు, మరియమ్మ, సలోమీ, తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ పరీక్ష తేదీ గడువు పెంచాలి



## – బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు మెమరండం

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణా ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సిని 3 నెలల పాటు వాయిదా వేసి డిఎస్సి అభ్యర్థులకు చదువూకునే వేసులుబాటు కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్ డిమాండ్ చేశారు. బుదవారం పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు తహసీల్దార్ కార్యలయం వద్ద ధర్నా చేసి తహసీల్దార్‌కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపధ్యాయ ఉద్యోగాల భర్తీ కొరకు నిర్వహిస్తున్నటువంటి డిఎస్‌సి పరీక్ష తేదీని పొడిగించాలని. డిఎస్సి అభ్యర్థుల చదువూకునే వెసులుబాటు లేకుండా, సమయం ఇవ్వకుండా, టెట్ పరీక్ష వ్రాసిన ఒక నెలరోజుల వ్యవధిలోనే మొక్కుబడిగా విద్యార్థులకు డిఎస్సి పరీక్ష నిర్వహించటం చాలదారుణమన్నారు. ఈ నెల 15 నుండి 30 వరకు తలపెట్టిన పరీక్ష తేదీలకు 3 నెలల గడువూ ఇవ్వాలని గత వారం, 10 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతూ ధర్నాలు చేస్తున్న ఈ ప్రభుత్వంకు ఉలుకు పలుకు లేదని విద్యార్థులు, నిరుద్యోగులు స్వచ్ఛందంగా నిరసనలు తెలుపుతుంటే వారిపై పోలీస్ నిర్బంధాలతోటి అణచివేస్తున్నారని తెలిపారు. వారికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యూజన విభాగం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమయమనిచ, ఎన్నికలకు ముందు విద్యార్థులను నిరుద్యోగులను నమ్మించి వారికి కల్లబొల్లి మాటలు చెప్పి. అరచేతిలో వైకుంఠం చూపించారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చినాక వోట్లువేసి గెలిపించిన నిరుద్యోగులపట్ల నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని, అధికారంలోకి వచిన వెంటనే జాబ్‌క్యాలెండర్ వేస్తామని, నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగభృతి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎన్నికల వాగ్ధనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్‌యాదవ్, ముత్యాల రాజేష్, కొప్పురి నవతన్, మాజీ సర్పంచ్ రాందాస్‌నాయక్, మహమ్మద్ జాహిద్, బాచి, మాజీ ఉపసర్పంచ్ రవినాయక్, శ్రీకాంత్‌నాయక్, గంగాధర్, షోయబ్, అహ్మద్, మోహిన్, పూర్ణచందర్‌నాయక్, లక్పతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంని కలిసిన నూతన ఎస్సై, ఎస్‌హెచ్‌ఓలు





మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – పినపాక మండలం బయ్యారం ఎస్‌హెచ్‌ఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజ్‌కుమార్, మణుగూరు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఎస్సై రంజిత్, బూర్గంపహాడ్ మండలం ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టి ఇళ్ల రాజేష్‌లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుధవారం మణుగూరు మండల కేంద్రం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛాలను అందచేశారు.

# డిఎస్సీ పరీక్ష వాయిదా వెయ్యాలి

## – బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – డిఎస్సీ పరీక్ష వాయిదా వెయ్యాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిచీంగ్‌లో వృత్తిని కోనసాగించాలనే లక్ష్యంతో చాలామంది యువకులకు డిఎస్సీ పరీక్ష కీలకమైన మైలురాయి అయితే, వివిధ ఊహించలేని పరిస్థితిలు, కొనసాగుతున్న విద్యాపరమైన సవాళ్ల కారణంగా, గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ప్రస్తుత కాలపరిమితిలో తగినంతగా సిద్ధం కావడానికి కష్టపడుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఉన్న షెడ్యూల్ యొక్క ఒత్తిడి వారి మానసిక, శారీరక శ్రేయస్సును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, వారి పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించే సామర్థ్యాన్ని అడ్డుకుంటుందన్నారు. ఈ ఇబ్బందుల దృష్ట్యా డిఎస్సీ పరీక్ష తేదీని రెండు లేదా మూడు నెలలు పోడిగించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అదనపు ప్రిపేరేషన్ సమయాన్ని అందించడం వలన విద్యార్థులు మరింత క్షుణ్ణంగా చదువుకునేందుకు వీలు ఉంటుందని, వారు ఆత్మవిశ్వాసంతో, స్పష్టతో పరీక్షకు చేరుకుంటారని, డిఎస్సీ పరీక్ష రెండు లేదా మూడు నెలలు పోడిగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉపతహసిల్దార్‌కి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. అదే విధంగా జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలని, ఎన్నికల హామీలో ఇచ్చిన గ్రూప్ పోస్టులను తక్షణమే పెంచాలని, ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రకారం టెన్త్, ఇంటర్ పాసైన విద్యార్థులకు రూ.25,000/–, డీగ్రీ పాసైన విద్యార్థులకు రూ.50,000/, ఫిజీ పాసైన విద్యార్థులకు లక్షా, పిహెచ్‌డి చదివిన వారికి రూ.5 లక్షలు వెంటనే అందించాలని, ఎన్నికల హమిల్లో భాగంగా విద్యార్థులకు స్కూటిలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, నజీర్‌షోను, యగంటి వెంకటేశ్, రాసాల రమేష్, రాజు, సురేష్, మడిపల్లి రమేష్, బాలకృష్ణ, శ్రీను, నవీన్, నంద్రు సురేష్, మల్లెల సంపత్, చందు, మురికిపూడి అశోక్, రాణా, సాయి, సమ్మయ్య, రాజానాయక్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి ఆధ్వర్యంలో 4వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 4వ రోజుకు చేరుకున్నాయి. కొత్తగూడెం హెడ్ ఆఫీసు ముందు నిర్వహిస్తున్న నిరాహార దీక్షలను ఏఐటీయూసీ యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య ప్రారంభించగా నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో బొగ్గ గనులను వేలం వేస్తుందని ఆ వేలానికి నిరసనగా అన్ని జిఎం ఆఫీసుల ముందు రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బొగ్గుబ్లాకులను ఎలాగైతే బీజేపీ పాలిత ప్రాంతాల్లో గనులను కేటాయించారో అదేవిధంగా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏర్పడిన నాటినుంచి ఏఐటీయూసి సింగరేణి కార్మికుల సమస్యలపై దశలవారిగా పోరాటాలు చేస్తున్నదని తెలియజేశారు. ఈ 8వ తారీకున కేంద్ర బొగ్గ గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డినీ కలిసి తెలంగాణలో ఉన్న బొగ్గ బ్లాకులను ఎలాంటి షరతులు లేకుండా సింగరేణి సంస్థకు కేటాయించాలని యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య వినతిపత్రం అందించినట్లు తెలిపారు. దానికి ఆయన కూడా సానుకూలంగా స్పందిస్తూ యూనియన్లు డిమాండ్ చేసిన విధంగా బొగ్గ బ్లాకులను సింగరేణికి వచ్చే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు వంగ వెంకట్, జి.వీరస్వామి, బ్రాంచ్ నాయకులు జె.గట్టయ్య, ఎస్.వి.రమణమూర్తి, కె.రాములు, క్రిస్టోఫర్, ఎస్.శ్రీనివాస్, మధు కృష్ణ, సురేంధర్, చంద్రయ్య, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

## – టిజెఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దారుకి వినతిపత్రం



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలో సాగులో ఉన్న పంట భూములకు ధరణిలో పెండింగ్లో ఉన్న సాదా బైనామాలు దరఖాస్తు పెట్టుకున్న, నెల్లిపాక రెవెన్యూ నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న రిజిస్ట్రేషన్ భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ జన సమితి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దారుకి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా మండలంలో గిరిజన, గిరిజనేతర రైతులు సాగు చేసుకుంటున్న పంట భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం సాదా బైనామా అమలు చేస్తామని చెప్పి అమలు చేయక రైతులను మోసం చేసి ధరణి పోర్టల్ తీసుకువచ్చి రైతులను మోసం చేసి కాస్తుదారు కాలాన్ని రద్దు చేశారని కాస్తు కాలంలో మాన్యువల్ పానీలు రకం రసీదులతో గతంలో బ్యాంకులో రుణాలు తీసుకున్నారని తెలిపారు. ధరణి వచ్చిన తర్వాత కేవలం పట్టాదారు పాసుపుస్తకాలు ఉంటే క్రాఫ్‌లోన్స్ ఇస్తున్నారని అనేకమంది చిన్న, సన్నకారు రైతులు పాసుపుస్తకాలు లేక అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల దగ్గర డబ్బులు అప్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. బ్యాంకులలో బంగారం తాకట్టు పెట్టి లోన్లు తెచ్చుకుంటున్నారని కానీ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సబ్సిడీ విత్తనాలు ఇచ్చే క్రమంలో పట్టాదారు పాసుపుస్తకాలు తప్పనిసరి చేయటం వలన చిన్న సన్నకారు రైతులు పండించిన పంటలు ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ రేటుకు దాన్యం అమ్మిపెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగులో ఉన్న పంట భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి పిప్పాల శ్రీనివాస్, నాయకులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మర్రి మధుసూదన్‌రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల వేలంపాటను కేంద్రం విరమించుకోవాలి - జమలయ్య



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట చేపట్టిన నాలుగో రోజు దీక్షల శిభిరాన్ని కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్ల బృందం సందర్శించి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే హక్కు కేంద్రానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థ ఐన సింగరేణికి తెలంగాణలోని బొగ్గు నిక్షేపాలు వెలికి తీసేందుకు అనుమతివ్వాలని, ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. యావత్ సింగరేణి కార్మికులు, ప్రజలు ఏఐటీయూసీ నిర్వహిస్తున్న పోరాటాలకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ధర్మరాజు, బోయన విజయకుమార్, భూక్య శ్రీనివాస్, నేరెళ్ల శ్రీను, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆరోగ్య కేంద్రంలొ చికిత్స పొందుతున్న రోగులను వైద్య సిబ్బంది విధుల తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వెంకటేశ్వర్లు, సిబ్బందితొ సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చైతన్యవంతం చేయాలన్నారు. సాధారణ ప్రసావాల నిర్దేశాన్ని పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతొ శానిటేషన్ పై దృష్టి సారించాలని చెప్పారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ బాలాజీ నాయక్, ఎంహెచ్ఎన్ డాక్టర్ చేతన్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ హత్య కేసులో నిందితుల అరెస్టు

### –కేసుని ఛేదించిన సిఐని అభినందించిన ఎస్పీ, డిఎస్పి



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– ఆటో డ్రైవర్ హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు, అక్రమ సంబంధమే కారణమని డిఎస్పి వెల్లడించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం టూ టౌన్ పరిధిలోని గౌతంపూర్ గ్రామపంచాయతీ సింగరేణి కాలనీలో నివాసముంటున్న ఆటో డ్రైవర్ సాహు ఈశ్వర్ కుమార్ అనే వ్యక్తి పై ఈనెల 6వ తేదీన మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు కత్తులతో పొడిచి ఆటోలో పారిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న టూ టౌన్ సీఐ రమేష్ కుమార్ హుటా హుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కత్తిపోట్లకు గురైన సాహూ ఈశ్వర్ ను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించడం జరిగింది. అక్కడినుండి ప్రాణాపాయస్థితిలో ఉండటం వలన మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని హాస్పిటల్ కు తీసుకు వెళ్ళటం జరిగింది. చికిత్స చేస్తున్న సమయంలో ఏడవ తారీకు సాహు ఈశ్వర్ కుమార్ అనే వ్యక్తి తన తుది శ్వాస విడిచాడు. సాహూ ఈశ్వర్ కుమార్ 15 సంవత్సరాల క్రితం సయ్యద్ ఎండి రహేన ను కులంతర వివాహం చేసుకున్నాడు వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు సాహెూ ఈశ్వర్ కుమార్ ఆటో డ్రైవింగ్ చేస్తూ తన జీవనాన్ని సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన రమేష్ అనే ఆటో డ్రైవర్ తో సహెద్ ఎండి రెహనా అక్రమ సంబంధం ఏర్పడింది. ఇది తెలుసుకున్న తన భర్త భార్యకు ఎన్నిసార్లు చెప్పినా పద్ధతిని మార్చుకోలేదు. సాహు ఈశ్వర్ భార్య తన ప్రియుడైన రమేష్ కు ఈ విషయాన్ని తెలియజేసింది ఎలాగైనా సాహూ ఈశ్వర్ వి అడ్డు తొలగించాలని నిర్ణయించుకున్నారు. హత్యకు ఒక ప్రణాళిక తయారు చేసి ఏ సమయంలో హత్య చేయాలని హత్య చేసిన హారిక రమేష్ తన ప్రియురాలైన సయ్యద్ ఎండి రహేన ని అడిగి తెలుసుకున్నాడు. అదే అదునుగా ఆరో తారీకు మధ్యాహ్నం మూడు గంటలు సమయంలో తన బామర్ది తో కలిసి హారిక రమేష్ అతని భార్య అతని బామ్మర్ది ముగ్గురు కలిసి సాహు ఈశ్వర్ కుమార్ ఇంటికి వచ్చి ఇంట్లో చొరబడి ఈశ్వర్ సాహును పొడిచి పారిపోవడం జరిగింది.. విచారణ చేపట్టి రెండు రోజుల్లోనే నిందితులను పట్టుకొని కోర్టుకు హాజరు పరిచిన 2 టౌన్ సిఐ రమేష్ కుమార్ ను అభినందించిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్. ఈ సందర్భంగా సిఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించే ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని ఆటోల సీరియళ్లు అడ్డాల వల్ల మహిళలు ప్రయాణాలు చేయలేకపోతున్నారని తమ దృష్టికి వచ్చిందని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగజేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు.

## పేద విద్యార్థుల చదువుల పట్ల కనికరం లేని సర్కార్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – పేద విద్యార్థుల చదువుల పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ కు కనికరం లేదని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాలరాజు అన్నారు. విద్యార్థులకు రాకుండ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణ కేంద్రంలో టీఎస్ ఆర్‌జెసి ఏరియాలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే పేద విద్యార్థులకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పేద విద్యార్థుల రావలసిన స్కాలర్షిప్ విడుదల చేయకుండా జాప్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని ప్రభుత్వం వెంటనే ట్రేండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు స్కాలర్షిప్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల విడుదల చేయవలసిన స్కాలర్షిప్ ప్రభుత్వం మంజూరీ చేయకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని స్తోమత లేక చదువుకునే వయసులో కూలిలుగా మారారని, విద్యార్థుల భవిష్యత్తు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల కనికరం చూపాలనివెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేసి ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఎటువంటి మానసిక ఇబ్బందులు లేకుండ చదువుకునే అవకాశం కల్పించి వారి భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు. ప్రభుత్వం స్కాలర్షిప్ లు విడుదల చేయకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వంపై పోరాటం నాకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కొంగ సాగర్, నల్ల రామకృష్ణ, శాంతిరాజ్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళ ఉత్పత్తుల ఎంపిక కార్యక్రమము వాయిదా

### –ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)– రీజినల్ మేనేజర్, ట్రైఫెడ్ ఏ.పీ, టీ.జీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరగవలసిన కార్యక్రమం, గిరిజన భవన్ భద్రాచలం నందు గిరిజనుల ద్వారా తయారు చేయబడిన హస్తకళల ఉత్పత్తులు, విడివికె ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, చేనేత ఉత్పత్తుల ఎంపిక కార్యక్రమం ఈనెల 19వ తేదీకు వాయిదా వేయడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక అయిన ఉత్పత్తులకు వెంటనే ట్రైఫెడ్ ద్వారా వెంటనే ధరను చెల్లించడం జరుగుతుందని, అంతేకాకుండా అట్టి ఉత్పత్తులను భారతదేశ వ్యాప్తంగా ఉన్న ట్రైఫెడ్ (120) విక్రయ కేంద్రంలో ద్వారా విక్రయించడం జరుగుతుందని, హాజరైన గిరిజన ఉత్పత్తిదారులకు రవాణా ఖర్చుల నిమిత్తం 50 కిలోమీటర్ల దూరంలోపు వారికి ఒక్కొక్కరికి రూ. 350/– మరియు 50 కిలోమీటర్ల పైబడిన వారికి ఒక్కొక్కరికి రూ.500/– చొప్పున చెల్లించడం జరుగుతుందని, ఆరోజు విచ్చేసిన గిరిజన వ్యాపారస్తులకు భోజన సౌకర్యం కల్పించబడునని ఆయన అన్నారు. కావున కేవలం ఆసక్తికర గిరిజన ఉత్పత్తిదారులు మాత్రమే తమ ఉత్పత్తుల నమూనాలతో ఈనెల 19 ఉదయం 10 గంటలకు గిరిజన భవనం, భద్రాచలం నందు కుల ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డులతో హాజరు కావాలని ఆయన కోరుతూ, ఇతర వివరములకు 9705499248,9848522841,7794921516 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.



# గుమ్మడవల్లి పాఠశాలకు తాళం

**-ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల డిమాండ్**
**-రోడ్డుపై బైఠాయించి నిరసన**





అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-మండల పరిధిలోని గుమ్మడవల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ పాఠశాలలో ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ రోడ్డెక్కారు. బుధవారం గ్రామ ప్రధాన వీధిలో విద్యార్థులు, గ్రామస్థులు బైఠాయించి నిరసన తెలిపారు. దాదాపు 150 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతులు ప్రారంభమై నెల రోజులు అవుతున్నా పాఠశాలకు 2ఉపాధ్యాయులు మాత్రమే ఉండడం. మిగితా వారు లేకపోవడంతో వారి భవిష్యత్తు కోసం విద్యార్థులు రోడ్డెక్కి బైఠాయించారు. పాఠశాల తరగతి గదులకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థులతో మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

పిల్లలను రోడ్డెక్కించిన కాంగ్రెస్: మాజీ ఎమ్మెల్యే మెచ్చ ఆఖరికి స్కూల్ పిల్లల్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రొడ్డేకించిందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభమై నెల రోజులు అవుతున్నా ఉపాధ్యాయులు లేకపోవడం సిగ్గు చేటని. పిల్లల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదని అన్నారు. విద్యారంగాన్ని ఎక్కడికో తీసుకెళ్తా అని కాంగ్రెస్ పార్టీ వారు అన్నారని ఎక్కడికో తీసుకెళ్ల నవసరం లేదని ముందు పాఠశాలలకు ఉపాధ్యాయులను పంపమని ఎద్దేవా చేశారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉపాధ్యాయులను పాఠశాలకు అందించి విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం కాకుండా ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

**-నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**
**- సీఐటీయూ**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర బిజెపి విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయడం కోసం సిఐటియు కేంద్ర కమిటీ పిలుపుమేరకు జూలై 10న కోరికల దినం పాటించాలని సిఐటియు గుండాల మండల కన్వీనర్ వజ్జా సుశీల పిలుపునిచ్చారు. బుధవారం గుండాల మండలం లో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు కోరికల దినం సందర్భంగా గుండాల మండల కేంద్రం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ ఇమ్మానుయేల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వజ్జ సుశీల మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం గా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదని, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించిందని అన్నారు. కార్పొరేట్, మతోన్మాదులను ప్రసన్నం చేసుకుని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి జులై 10న దేశవ్యాప్తంగా కోరికల దినం పాటించండం జరుగుతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులందరికీ కనీస వేతనం రూ 26వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దుచేసి పారితోషికాలు కాకుండా కనీస వేతనాలు నిర్ణయించాలని, అంగన్వాడి,ఆశా మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివోఏ, వైద్య ఆరోగ్య రంగం తో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలీ వెజ్, ఔట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆరెం ఈశ్వరి, సత్యమ్మ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రం



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్‌తో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు నర్సింహ మాట్లాడుతూ.. గత 10ఏళ్ళ గా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ప్రభుత్వ రంగ సంస్థలను లీజుకు ఇవ్వడం అమ్మి వేయడం ప్రైవేటీకరణ చేయడం లాంటివి మరింత వేగవంతం పెంచిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను లీజుకి ఇస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్మిక చట్టాలు రక్షణకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను బహిరంగ వేలం వేస్తుందని ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఎస్సీ పరీక్షల కాల పరిమితి పెంచాలి



**-బిఆర్ఎస్ యువజన విభాగం ధర్నా**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-తెలంగాణ రాష్ట్రంలో డిఎస్సీ పరీక్షల కాల పరిమితిని పెంచాలని అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు డిఎస్సీ కాలపరిమితి పెంపు విషయంపై వనతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాష్, బజారయ్య, సోమిని రాజా రమేష్, చరణ్, వెంకట్, ఆనంద్, సూరి, సుబ్బారావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బి.టెక్. కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తుల గడువు పెంపు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు ఏరియా సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకతీయ యూనివర్సిటీ కొత్తగుడెం, జే.యాన్.టి.యు(హెచ్) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని నందు బి.టెక్ కోర్సులలో చేరుట కొరకు దరఖాస్తుల గడువు పెంచడం జరిగిందని ఏరియా జియం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధికారుల, ఉద్యోగుల పిల్లలకు మైనింగ్, సివిల్, మెకానికల్,కంప్యూటర్ సైన్సు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ విభాగాలలో సీట్స్ కేటాయించారని, ఉద్యోగులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లుయితే సంభందిత గని, విభాగాలలో సంప్రదించగలరని తెలిపారు. ఇట్టి దరఖాస్తు చేసుకునే యువతి యువకులకు తెలంగాణా రాష్ట్రము నిర్వహించిన 2023-24 ఎం సెట్ లో ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తు లో హాల్ టికెట్ నెంబర్, ర్యాంక్ స్పష్టంగా నమోదు చేయాలి.. దరఖాస్తు లో 2023-24 ఎం సెట్ మెరిట్ యొక్క జిరాక్స్ కాపీ సమర్పించాలి. దరఖాస్తు లో కుల ధ్రువీకరణ పత్రం మరియు స్తానికం, నాన్-లోకల్ సమర్పించాలి. కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి ఐ.డి. కార్డును సమర్పించాలి. కౌన్సిలింగ్ లో ఎంపికైన అభ్యర్థులు ప్రవేశ రుసుము చెల్లించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తు లను ఈ నెల 20 వ తేదీ లోపు సంభందిత గని. విభాగాలలో అందజేయాలిని తెలియజేశారు.

## బాల కార్మికులతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవు



– సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–బాల కార్మికులను పనిలో పెట్టుకొని వారితో పని చేయిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి అన్నారు. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ముస్కాన్ టీం సందర్శించి ముగ్గురు బాల కార్మికులను గుర్తించారు. బాల కార్మికులను నిబంధనలకు విరుద్ధంగా పనిచేయిస్తున్న ముగ్గురు దుకాణ యజమానులపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి తెలిపారు. బాల కార్మికులతో పని చేయిస్తున్న ఎండి షాదిక్ పాషా, కే హేమంత్, ఎండి సమీర్ పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ముస్కాన్ టీం కొత్తగూడెం సహాయక కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ టీం లో సామాజిక కార్యకర్త భారతి కొత్తగూడెం ఒకటో పట్టణ ఎస్సై రవికుమార్, కానిస్టేబుల్స్ పూజిత, బిక్షమయ్య, కిషన్, లు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించిన ఎంవిఐ మనోహర్



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ఎదుట మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ డి మనోహర్ వాహనాల తనిఖీ నిర్వహించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహన దారులు తమ వెంట సరైన పత్రాలను వాహనాల్లో తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. వాహనాలపై ఉన్న జరిమానాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది భీముడు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండలంలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు నూతన జాతీయ విద్యా విధానం కరుకులం మీద శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ నిర్మల జ్యోతి పాల్గొని టీచర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నూతన సిలబస్ ఆధారంగా మండలంలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులు పాటు శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామని, ఈ శిక్షణా తరగతులను అంగన్వాడీ టీచర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ మాస్టర్ ఎం నాగమణి సూపర్వైజర్లు గంగాజలం, అరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## మా బ్యాంకుకు మేనేజర్ ను కేటాయించండి సారో !

– పంట లోన్లు డ్వాక్రా లోన్లు ఈ వ్యవసాయ సీజన్ కు అందుతాయో లేదో
– ఖాతాదారుల ఆందోళన.




కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు కు మేనేజర్ ను తక్షణమే కేటాయించాలని బ్యాంకు ఖాతాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. బ్యాంకు మేనేజరు ట్రాన్స్ఫర్ లో భాగంగా రిలీవ్ అయి 20 రోజులు గడుస్తున్న నేటికీ కొత్త మేనేజర్ ను ఏర్పాటు చేయలేదని ఈ నేపథ్యంలో ఈ వ్యవసాయ సీజన్ కు పంట పెట్టుబడులు పంట లోన్లు డ్వాక్రా లోన్లు పంట పెట్టుబడులకు అందుతాయో లేదో అని వారి మనసుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. మండలంలో గిరిజన ప్రజానీకం పెట్టుబడులకు డబ్బులు లేక ప్రైవేటు పెట్టుబడిదారులను గిరి గిరి పెట్టుబడిదారులను ఆశ్రయిస్తూ అధిక వడ్డీలకు మోసపోతున్న పరిస్థితి ఉంది. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతుబంధు అమలు చేయడంతో పెట్టుబడి కొంత ఉపశమనం కలగడంతో రైతులు ఆర్థికంగా వృత్తి సాధించారు. అటువంటి తరణాల్లో ఈ సీజన్లో ఇంకా రైతుబంధు రైతు భరోసా అమలు చేయనప్పటికీ వ్యవసాయ లోన్లు డ్వాక్రా లోన్లు బ్యాంకులో రుణం తీసుకోవడంతో వ్యవసాయ పెట్టుబడులకు అందుతాయని ఆశించిన ప్రజలకు నిరాశ మిగిలేలా ఉందని పెట్టుబడికి డబ్బులు లేకపోతే సకాలంలో వ్యవసాయం సాగేలా ఉండాలని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి బ్యాంకుకు మేనేజర్ను కేటాయించాలని మండల ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంతాప సభను జయప్రదం చేయండి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 11న ఇల్లందులో జరుగు ఎల్ వి సంతాప సభను జయప్రదం చేయాలని భూక్య హర్జ్య కోరారు. అనంతరం మండల కేంద్రంలో ని బద్దుతండా గ్రామంలో సంతాప సభ పోస్టర్ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 11న ఇల్లందులో పార్టీ జిల్లా నాయకులు జె. సీతారామయ్య అధ్యక్షతన జరిగే సంతాప సభలో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.అనురాధ, ఎం.శ్రీనివాసులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు భూక్య నర్సింగ్ , ధారావత్ బిక్యా, బాదావత్ ఈరియా, భీముడు, వెంకన్న, నరేష్, లక్ష్మణ్, గణేష్, కిషన్, యుగంధర్, ఇస్లావత్ ఈరియా తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బొగ్గు గనులను సింగరేణి కే కేటాయించాలి

– ఇల్లందు ఏరియా ఇన్చార్జి జీఎం మల్లారపు మల్లయ్య కు వినతిపత్రం






ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సెక్షన్ 11ఏ / 17(ఎ) ఎం ఎం డి ఆర్ 1957 ప్రకారం సింగరేణికె కేటాయించాలని,జెఏసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఇంచార్జి జనరల్ మేనేజర్ మల్లారపు మల్లయ్య కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాక్ నాయకులు ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, సిఐటియు నాయకులు తాల్లూరి కృష్ణ, ఐఎఫ్టీయూ కొండపల్లి శ్రీనివాస్,ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి రాంసింగ్ , ఐఎఫ్టీయూ మల్లెల వేంకటేశ్వర్లు, మాట్లాడుతూ గతంలో వేలంలో పెట్టిన కోయాగుడెం , సత్తుపల్లి –3 , శ్రావణ పల్లి –3 కల్యాణి ఖని బ్లాక్ లను సింగరేణి కే కేటాయించాలని , సత్తుపల్లి బ్లాక్ కి ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే ఒబి పోయడానికి వారికి స్థలం లేదని , ఇల్లందు లోని కోల్ బ్లాక్ షెడ్యూల్ ఏరియా లో ఉందని దానిని ప్రవేటు వాళ్ళు కి కేటాయించడం చట్ట విరుద్ధం అని మిగిలిన వాటికి అనేక సార్లు వేలం లో పెట్టిన ఎవరు ఆసక్తి చూపలేదని వాటిని నామినేషన్ పద్దతి ద్వారా సింగరేణి కే కేటాయించాలని అలాగే వికే7 , కేకే పీ ఓ సి , ఇల్లందు 21 ఇంక్లైన్ కి పర్యావరణ అనుమతులు రాక ఉత్పత్తి కి ఆటంకాలు ఎదురు అవుతోందని, వేంటనే యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ ధర్నా లొ సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఉడత ఐలయ్య,అబ్బాస్, ఆలేటి కిరణ్, కాంగర వేంకటేశ్వర్లు, గడదాసు నాగేశ్వరరావు, గుగులోత్ కృష్ణ, సామల శ్రీనివాస్, దాట్ల శ్రీకాంత్, సంజీవ చారి, షేక్ సర్వర్, నూనె శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బాణొత్ బాలాజీ, వడ్ల శ్రీనివాస్, యుగందర్, వేంగళ రవి, పైడి రాజు, జివి శ్రీనివాస్, వేంకటనర్సయ్య, భయ్యా వరప్రసాద్, బొల్లేద్దుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పెద్ద గౌండ్ల పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేసి సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, టీచింగ్ వృత్తిని కొనసాగించాలనే లక్ష్యంతో చాలామంది యువకులకు డిఎస్సీ పరీక్షలో కీలక మైల్ రాయి అయితే ఊహించలేని పరిస్థితులు కొనసాగుతున్న విద్యాపరమైన సవాళ్ల కారణం చేత తగినంతగా సిద్ధం కావడానికి కష్టపడుతున్నారని దాని దృష్టిలో ఉంచుకొని షెడ్యూలు ఒత్తిడి లేకుండా డిఎస్సి ని మూడు నెలలు పొడిగించాలని కోరారు. అదేవిధంగా నిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి




**– నాలుగు లేబర్ కోడ్లలను రద్దు చేయాలి– సిఐటియు.**

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు కోరికల దినం సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రం నుండి ఎమ్మార్వో ఆఫీస్ కు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎమ్మార్వో నాగభవాణి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈసందర్భంగా బుధవారం వీరన్న మాట్లాడారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం గా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ,బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదన్నారు. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించిందని, కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకుని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉన్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి జులై 10న దేశవ్యాప్తంగా కోరికల దినం పాటించండం జరుగుతుంది అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ 26వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దుచేసి పారితోషికాలు కాకుండా కనీస వేతనాలు నిర్ణయించాలని, అంగన్వాడి,ఆశా మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివోఏ, వైద్య ఆరోగ్య రంగం తో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కార్మిక చట్టాలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలీ వెజ్, ఔట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుగుణ, సారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి జయంతి



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – న్యూలైఫ్ సొసైటి ఆఫ్ ఇండియా చైర్మన్ సావి భాస్కర్ ఆధ్వర్యంలో కెఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కె.లక్ష్మారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం దివంగత డాక్టర్ లక్ష్మారెడ్డి జయంతిని పురస్కరించుకొని పాల్వంచ పట్టణంలోని స్థానిక ఆశ్రమ పాఠశాల వెనుక గల న్యూ లైఫ్ సొసైటి ఆఫ్ ఇండియా కార్యాలయంలో భాస్కర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పేద విద్యార్థులకు చేయుతనిచ్చి వారికి విద్యాదానం చేసిన మహానీయుడు డాక్టర్ కె.లక్ష్మారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు జిల్లేపల్లి స్టాలిన్, బాషబోయిన వేణు, అటికేటి శంకర్, నరేందర్, అర్కె విష్ణు, అభిషేక్, శారద, రాజేష్, పార్వతి, సలీమ, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13, 14 తేదీలలో ఆదివాసీ పరివార్ జాతీయ సమావేశాలు

**– అధికసంఖ్యలో గిరిజనులు జయప్రదం చేయాలి**

**– ప్రోగ్రాం కన్వీనర్, మాజీ జెడ్పిటిసి గుండు శరత్**

భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్) – జల్ జంగిల్ జమీన్ పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలని చేయాలని ఆదివాసి పరివార్ జాతీయ నాయకులు మాజీ జెడ్పిటిసి గుండు శరత్ అన్నారు. దేశంలో ఎదుర్కొంటున్న వివిధ ఆదివాసి తెగల సమస్యలపై భద్రాచలం కేంద్రంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్ గుండు శరత్ ఓ ప్రకటన వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారుగా 17 కోట్ల మంది ఆదివాసుల సమస్యల పట్ల, 5, 6వ షెడ్యూల్ ప్రాంతాల పట్ల కేంద్ర ఆయా రాష్ట్రాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తున్నాయని, ప్రభుత్వ విధానాల పట్ల ఆదివాసుల మనుగడ, గుర్తింపు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి సంఘాల్లో ఉన్న జాతీయ నాయకత్వాన్ని ఒకే వేదిక పైకి తీసుకురావాలని ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాంజీ గో %శీ%డు, బీర్స ముండా, రాణి దుర్గావతి, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు, గంటన్న దొర,మల్లు దొర, కోరన్న మల్లన్న, సోయంగులు కామయ్య, కాను ముర్ము, సిద్దు ముర్ము పోరాటాల స్ఫూర్తితో.. జల్, జంగల్, జమీన్, పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ప్రస్తుతం ఉన్నటువంటి సమాజంలో ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. విద్యా–వైద్యం–ఉపాధి– భూమి, అడవిపోడు భూములు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గిరిజన సంక్షేమం, ఐటిడిఎల పనితీరుపై చర్చిస్తున్నట్లు వారు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై ఉద్యమ ప్రణాళిక ప్రకటించబోతున్నట్లు, గిరిజన ముసాయిదా తయారు చేయనున్న సమావేశమునకు నలుమూల నుండి గిరజనలు తరలివచ్చి సమావేశమును జయప్రదం చేయాలని తెలిపారు.



# పాల్వంచ పట్టణానికి వెంటనే మున్సిపాలిటి ఎన్నికలు నిర్వహించాలి

**– కొత్తగూడెం–పాల్వంచ పట్టణాలకు అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని**

– కృతజ్ఞతలు తెలిపిన ఆల్ ఇండియా ఎస్సి/ఎస్టి రైట్స్ ప్రొటెక్షన్ సొసైటి

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ–కొత్తగూడెం జంట పట్టణాల అభివృద్ధికి, కొత్తగూడెం, పాల్వంచలకు ఔటర్ రింగ్రోడ్, పాల్వంచ బైపాస్ రోడ్ నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ర నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఆల్ ఇండియా ఎస్సి/ఎస్టి రైట్స్ ప్రొటెక్షన్ సొసైటి రాష్ట్ర కార్యదర్శి కాల్వ భాస్కరరావు, పట్టణ ప్రెసిడెంట్ కాల్వ ప్రకాశరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి సోమయ్యలు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పాల్వంచ పట్టణానికి సుమారు 20 యేళ్ళుగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించక పోవడం పట్టణ అభివృద్ధి కుంటు పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచ మున్సిపాలిటికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో సర్వే నెంబర్ 817, 999, 444, 727 లలోని భూములకు, ఇళ్ళకు రిజిస్ట్రేషన్లు కాక, భూహక్కులు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంపై ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రులు, సిసిఎల్ఎ స్థాయిలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పట్టణంలో 60 యేళ్ళ క్రితం కట్టిన ఎ, బి, సి, డి స్టేషన్లను కూల్చివేయుట వలన 2500 మంది కార్మికులు బైట ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు నిర్వహించుకుంటున్నారని, ఉమ్మడి జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి, తుమ్మలలు ఈ విషయంపై స్పందించి తక్షణమే 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ను నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో కమ్యూనిటిహాల్స్ నిర్మాణం చేయాలని ఇందుకు ఎమ్మెల్యే కూనంనేని వెంటనే మున్సిపల్ అధికారులను ఎస్టిమేట్స్ తయారు చేయించేందుకు ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రకుమార్, వెంకటేశ్వర్లు, రామారావు, రామస్వామి, సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికీ కఠిన కారగారి శిక్ష




కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) – గంజాయి అక్రమ రవాణా కేసులు ఇద్దరికీ కఠిన కారగారి శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఇద్దరికీ 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఒక లక్ష రూపాయల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా..... భద్రాచలంకు చెందిన తాడి శివ శంకర్ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మల్కాన్ గిరి జిల్లా బాపనపల్లికి చెందిన ఆజగర్ ఖాన్ అలియాస్ సంతోషులు 2023 జూన్ 16న సిఆర్పి క్యాంపు కూనవరం రోడ్డు భద్రాచలం నందు మారుతి ఈకో వ్యాన్లో 242 గంజాయి పొడి ప్యాకెట్లు యూనికాన్ మోటార్ సైకిల్ లో నాలుగు కిలోల అక్రమ రవాణా చేయుచుండగా అప్పటి భద్రాచలం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీకాంత్ తన సిబ్బందితో వాహనం తనిఖీ చేయుచుండగా వేగంగా వచ్చుచున్న వీరి వాహనాలను ఆపి పరిశీలించగా పొడి గంజాయి ప్యాకెట్లు లభ్యమవుగా మొత్తము తూకము 484 కెజిలు వాటి విలువ రు. 96,80,000/– కలదుగా గుర్తించి పంచుల సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీనం చేసుకొని భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు భద్రాచలం సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు, ఒడిస్సా రాష్ట్ర మల్కాన్ గిరి జిల్లాకు చెందిన త్రినాథ్,పాపారావు,ఏలియాస్ పప్పు సింగ్,తాతారావు ఏ రాజు, మడకం రాము, బాబి, ఢిల్లీకి చెందిన నంద, అభయ్ అను వారు దొరకనందున కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్ లో సప్లమెంటరీ చార్షీట్ వేస్తామని పోలీసు అధికారులు కోర్టు కు వివరించారు. కోర్టులో నలుగురు సాక్షులను విచారించారు. వాదనల అనంతరం తాడికొండ శివశంకర్, ఆజగర్ఖాన్ అలియాస్ సంతోష్లపై నేరము రుజువు కాగా ఇద్దరికి 12 సంవత్సరంల కఠిన కారాగార శిక్ష, విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిస్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయ్కుమార్ నిర్వహించగా, లైజాన్ ఆఫీసర్ ఎం.హరిగోపాల్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్) భద్రాచలం పి.సి. సుధీర్ బాబులు సహకరించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**
**-రూ 2 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం.**
**-మండలంలో సుడిగాలి పర్యటన**
**-అధికారులు గ్రామాలలో పర్యటించాలి.**
**-వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ఆదేశం.**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మండల స్థాయి అధికారులు నిత్యం గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పినపాక మండలంలోని పినపాక, సీతంపేట, బోటిగూడెం గ్రామ పంచాయతీలలో సుమారు ఐదు గంటల పాటు సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభించి, గ్రామాలలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొలుత పినపాక మండలంలోని మారేడు గూడెం గ్రామంలో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాలచెరువు, వసంతరావు కుంట వరద నీరు గ్రామంలోకి రావడంతో తమ ఇళ్ళు ముంపునకు గురి అవుతున్నాయని తెలపడంతో, వరదనీరు గ్రామంలోకి రాకుండా కాలువకు ఇరువైపులా కట్టనిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలకు సీసీ రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామానికి సుమారు రూ 80లక్షల తో నిర్మించిన నూతన బ్రిడ్జి, రూ 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పినపాక మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా రూ 1కోటి 60లక్షలతో నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. అన్ని వసతులతో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని, ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలు కోసం ఇంకా ఎంత నిధులు మంజూరు చేయించాలో పూర్తి వివరాలతో లిస్ట్ అందించాలని కోరారు. మరో పది రోజుల్లో నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్ వార్డ్ లను పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వైద్య సిబ్బంది



24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రజలకు కష్టంతో కాకుండా ఇష్టంతో వైద్యం చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆసుపత్రి సిబ్బంది పలు సమస్యలు తెలపడంతో వెంటనే జిల్లా వైద్యాధికారితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ గతంలో నిర్మించిన తరగతి గదులు కుంగిపోయి ఫ్లోరింగ్ రాళ్ళు పగిలిపోవడంతో వెంటనే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చక్కగా చదువుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలకు పహారిగోడ, బ్రిడ్జి నిర్మాణం చేయించాలని ఉపాధ్యాయులు కోరగా ఎంతమేరకు నిధులు అవసరం అవుతాయో వివరాలు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చిమొక్కలు, చెత్త మొత్తం తొలగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు, ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలలు, ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ వాటి నిర్మాణం లో నాణ్యత లోపం వలన తొందరగా శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. వెంటనే మరమ్మతులు చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అనంతరం సీతంపేట, బోటిగూడెం గ్రామపంచాయతీలలో సుమారు రూ 1కోటితో నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టులను ప్రారంభించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు త్రాగునీటి సమస్య ఉన్నదని తెలపడంతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తోట సూర్యనారాయణ, ఎంపిడిఓ రాఘవరపు రామకృష్ణ, ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, విద్యుత్ ఏఈ కావ్య, పీఆర్ ఏఈ రొనాల్డ్, ఆర్ఐ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, వైస్ ఎంపిపి కింది సుబ్బారెడ్డి, నాయకులు కొర్సా ఆనంద్, ఉడుముల రవీందర్ రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, పరిమి వెంకటేశ్వర్లు, నవ్వాతి శ్రీను, ఆరె శంకర్, బండారు సాంబయ్య, అచ్చా నవీన్, తోలెం కళ్యాణి, గొగ్గల నాగేశ్వరరావు, కొండేరు పుల్లయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

-ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..
-కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
-సర్కిల్ ఇన్స్పెక్టర్ టి సురేష్.






ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ బుధవారం ఆయన సందర్శించారు అనంతరం మండల పరిధి లోని వివిధ గ్రామాల యువతకు మత్తు పదార్థాలు మారకద్రవ్యాలు నాటు సారా సేవిస్తే కలిగే నష్టాలు గురించి వివరించారు అలాగే వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు అలాగే క్షణికావేశానికి గురై ఆత్మహత్యలకు పాల్పడొద్దని దాని ద్వారా వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడతారని అన్నారు. కొత్తగా ఏర్పడ్డ చట్టాలపై అవగాహన కల్పించారు. మైనర్ బాలురు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల పై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మొబైల్ ఫోన్లో వచ్చే ఫేక్ లింకులను ఓపెన్ చేయొద్దని సైబర్ నేరగాళ్ల మోసాలకు బలి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రతీష్, ఏఎస్ఐ వెంకటరెడ్డి వెంకటేశ్వర్లు,హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, కానిస్టేబుల్స్ ఉపేందర్, వెంకటేశ్వర్లు, శ్రీను, హొూమ్ గార్డ్స్ కన్నయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మృతి చెందిన బాలుని కుటుంబానికి పోలీస్ శాఖ సహాయం

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – గత కొద్ది రోజుల క్రితం పిడుగుపాటుకు గురై మృతి చెందిన బాలుని కుటుంబానికి సీఐ సురేష్, ఎస్సై రతీష్ ఆధ్వర్యంలో 2 క్వింటాల బియ్యాన్ని సహాయంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం పిడుగుపాటుకు మృతి చెందిన బాలుని కుటుంబానికి తక్షణ సహాయంగా పోలీస్శాఖ ఆధ్వర్యంలో రూ 5000లు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రతీష్, ఏ ఎస్ ఏ వెంకటరెడ్డి పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి శ్రీను ఉపెందర్ వెంకటేశ్వర్లు హొూంగార్డు కన్నయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ - ఉపాధి అవకాశాలకై యువత ఉద్యమించాలి



**– గుమ్మడి నరసయ్య,వాంకుడోత్ అజయ్.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్). ఉద్యోగ ఉపాధి అవకాశాలకై ఉద్యమించడానికి యువత సిద్ధంగా ఉండాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ యువతకు పిలుపునిచ్చారు.ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు కామ్రేడ్ ఎల్లన్న ట్రస్ట్ భవన్ ఇల్లందులో బుధవారం ఉత్సాహ భరితంగా జరిగాయి. ముందుగా పి వై ఎల్ బిగిపిడికిలి జెండాను ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు వాసం బుచ్చి రాజు ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన రాజకీయ శిక్షణ తరగతులు కొర్సా రామకృష్ణ, పూనెం మంగయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ శిక్షణా తరగతులకు సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ చంద్ర అరుణ "మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథం" అనే సబ్జెక్టును వివరించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో ఇల్లెందులో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరయ్య, సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్( ప్రజాపందా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముద్ద భిక్షం. పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వాంకుడోత్ అజయ్ లు ప్రసంగిస్తూ దేశంలో ఎన్ డి ఏ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఎన్నో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయని వారు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తమ ఎన్నికల ఎజెండాలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని బూటకపు వాగ్దానాన్ని చేశారని, గత పది సంవత్సరాలలో జాతీయ పరీక్ష పత్రాలను 47 సార్లు లీకేజీలకు పాల్పడి నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని తెలిపారు.దీంతో దేశంలో ఉన్న నిరుద్యోగులు విద్యార్థుల జీవితాలు రోడ్డున పడుతున్నాయన్నారు. బిజెపి అమలు చేస్తున్న కేంద్రీకృత విద్యా విధానంతో అసమానతలు మరింత అధికమవుతున్నాయని, దేశంలో మతతత్వ బిజెపి పార్టీ ఒకే దేశం, ఒకే పరీక్ష ఒకే ఎజెండా అమలుకు పని చేస్తుందని లీకేజీల మాఫియాను తమ పాలిత రాష్ట్రాలలో పెంచి పోషిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెగా డీఎస్సీని 100 రోజులలో ప్రకటిస్తామని , అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న మెగా డీఎస్సీ ని ఏర్పాటు చేయకుండా , నామమాత్రపు పోస్టులను భర్తీ చేస్తు వాయిదాల పర్వమును కొనసాగిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువకుల భవిష్యత్తు అంధకారమైపోతుందని వారు ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్రంలో యువతను మద్యం కు బానిస చేస్తూ ,గంజాయి లాంటి మారకద్రవ్యాలను యదేచ్చగా రాష్ట్రంలో ఎక్కడబడితే అక్కడ అమ్ముతున్న ప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు.దొరికిన వారిపై కేసులు పెట్టకుండ, గంజాయి విక్రయించే వారిని ప్రోత్సహిస్తూ యువత జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ధరావత్ దేవా, కార్యదర్శిగా కొర్సా రామకృష్ణలతో పాటు15 మంది కమిటీ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృధ్వి, ఏఐపీకేఎంఎస్ జిల్లా జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ఎస్సి బోస్, జిల్లా నాయకులు నూప భాస్కర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర బిచ్చ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు వాసం బుచ్చిరాజు, జిల్లా నాయకులు ఇస్లావత్ కోటేష్, వై సతీష్, కుంజ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ పరీక్ష తేదీనీ పొడిగించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష డీఎస్సీని పరీక్ష తేదీని పొడగించాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష అభ్యర్థులకు మెరుగైన ప్రిపరేషన్ చేసుకోవడానికి పరీక్ష తేదీని రెండు లేదా మూడు నెలలు పొడిగించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీచింగ్ వృత్తిని ఎంచుకోవాలనే లక్ష్యంతో చాలామంది యువకులు, డీఎస్సీ పరీక్ష ఒక కీలక మైలురాయి అయితే ఊహించని పరిస్థితులు కొనసాగడంతో గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ప్రస్తుతం కాలపరిమితి తగినంతగా లేకపోవడంతో ప్రిపరేషన్కు సమయం లేనందున విద్యార్థులు నష్టపోతున్నారని వారన్నారు ఇప్పటికే షెడ్యూల్ ను ప్రకటించడంతో మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని వారి సామర్థ్యాన్ని ప్రదర్శించడంలో మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని రెండు లేదా మూడు నెలలు పొడిగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు గ్రూప్స్ పోస్టులు పెంచాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఎన్నికల హామీలు భాగంగా టెన్త్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు రూ 25వేలు ,డిగ్రీ పాసైన విద్యార్థులకు రూ 50 వేలు ,పీజీ పాస్ అయిన విద్యార్థులకు లక్ష, పీహెచ్డీ చదివిన వారికి ఐదు లక్షలు అందించాలని విద్యార్థులకు స్కూటీలు తక్షణమే ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు ఊకే రామనాథం, పాయం నరసింహారావు, కొమరం విశ్వనాథం, పోగు వెంకటేశ్వర్లు గోగ్గల నరసయ్య, యువజన విభాగం మండల అధ్యక్షుడు గుండ్ల రంజిత్ కుమార్, కటకం లేనిన్, చర్ప వసంతరావు, కటకం లేనిన్, జిమ్మిడి ప్రకాష్, ఎగ్గడి శ్రీనివాసరావు, గాంధర్ల సతీష్, మెంతిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇల్లందులో నిర్వహించే ఎల్ విశ్వనాథం సంతాప సభను జయప్రదం చేయండి



**–మోకాళ్ళ రమేష్**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– విప్లవోద్యమంలో తుదికంటూ అగ్ని రవ్వ గా పనిచేసి అశువు లు బాసిన కామ్రేడ్ ఎల్. విశ్వనాథం సంతాప సభను ఇల్లందులో గురువారం నిర్వహించనున్నామని ఈ సంతాప సభకు విప్లవ పార్టీ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ కోరారు. బుధవారం ఇల్లందు మండలంలోని కొల్లాపురంలో రావుల ఉపేందర్రావ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈనెల 11న ఇల్లందులో నిర్వహించే సంతాప సభకు సంబంధించిన గోడపత్రికలను రమేష్ ఆవిష్కరించారు. ఇల్లందులోనూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్, శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్.వి. త్యాగజీవి అని పీడిత ప్రజారాజ్యం వచ్చేవరకు ఆయనకు మరణం లేదన్నారు. పీడిత తాడిత ప్రజలకు బాధలు ఉన్నంతకాలం సదా ఆయన జీవించే ఉంటాడనివారు అన్నారు. రొంపేడు మేజర్ గ్రామపంచాయతీకి ఉపసర్పంచిగా బాధ్యతలు స్వీకరించి ప్రజల మన్ననలు పొందాడనివారు తెలిపారు. కార్మిక ఉద్యమ అవసరాల రిత్యా కొత్తగూడెం వెళ్లి అక్కడ సింగరేణి గని కార్మికులు,కాంట్రాక్టు కార్మికులు హమాలీ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత, సంఘటిత కార్మికుల సమస్యలపై పలు ఉద్యమాలను నిర్వహించారని అన్నారు. ఆదివాసి,గిరిజన ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలను నిర్వహించారని దాదాపు 35 హత్య కేసులు ఇతర కేసులు ఎల్.వి పై పెట్టి చిత్రహింసలు జైలు నిర్బంధాన్ని అమలు చేశారని వివరించారు. సొంత ఇల్లులేని ఆదర్శమూర్తిగా ఎల్. విశ్వనాథం గడిపిన జీవితం విప్లవ ఉద్యమాలకు ఎంతో ఆదర్శనీయమైందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మోకాళ్ల సుగుణ, సమ్మక్క, శివ, రాంబాబు, కృష్ణ, గణేష్, రమేష్, మల్లమ్మ, రమణ, రాజమ్మ, విమల, నాగమ్మ, విష్ణు, రామ్ చందర్, ఏ.మహేందర్, సాయి, లక్ష్మణ్, వీరన్న, శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి పాలనలో జర్నలిస్టులపై దుశ్చర్యకు పాల్పడిన పోలీసులు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– హైదరాబాదులోని ఉస్మానియా క్యాంపస్ లో బుధవారం కవరేజ్ కోసం వెళ్లిన జీ న్యూస్ ఛానల్ విలేకరిని పోలీసులు గల్లా పట్టుకుని కారులో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. ఇది న్యాయమా అని అడిగిన జర్నలిస్టుతో నీకు పని పాట లేదా అని పోలీస్ ఆఫీసర్ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం, విలేకరి బాధ్యతని నిర్వహిస్తున్న జర్నలిస్టును పోలీసులు ఈ విధంగా పోలీస్ స్టేషన్ కు లాక్కెళ్ళడంతో మీడియాపై జరుగుతున్న పోలీసు దాడులను ఖండిస్తూ సచివాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు ఐక్యమై ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల దుశ్చర్యకు నిరసనగా సెక్రటేరియట్ మీడియా సెంటర్లో జర్నలిస్టులు బైఠాయింపు చేశారు.



# పొంగులేటి శ్రీనన్న ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వహిస్తాను

**-డిసిసిబి డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పీటిసి మేకల మల్లి బాబు యాదవ్**

**-గత ప్రభుత్వ హయాంలో పండితాపురంలో జరిగిన అల్లర్లకు ఒక సంవత్సరం అయిన సందర్భంగా విలేకర్ల ఇష్టాగోష్టి సమావేశంలో తన అభిప్రాయాలు వెల్లడించిన మల్లి బాబు యాదవ్**

**-బీసీ నేతగా తన ఎదుగుదలను చూసి ఓర్వలేక తనను మానసికంగా ఆర్థికంగా చాలా నష్టపరిచారని ఆవేదన**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

2014 నుండి పొంగులేటి శీనన్న అనుచరుడిగా, ఆయన బాటలో నడుస్తున్నానని, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఆయన వెంటే ఉంటానని, రాజకీయంగా గాని వ్యక్తిగతంగా గాని శీనన్న ఎలాంటి బాధ్యతలు అప్పగిం చినా , ఆ మాటే శిరోధార్యంగా భావించి నిర్వహిస్తానని డిసిసిబి డైరెక్టర్ కామేపల్లి మాజీ జెడ్పీటిసి మేకల మల్లీ బాబు యాదవ్ తెలిపారు. బుధవారం నాడు పత్రికా విలేకరుల ఇష్టా గోష్టి కార్యక్రమంలో పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు మల్లి బాబు యాదవ్ సమాధానం ఇచ్చారు. యాదృచ్ఛికంగా గత సంవత్సరం ఇదే రోజున పండితాపురం లో జరిగిన రాజకీయ గొడవల నేపథ్యంలో జైలుకు వెళ్లడం జరిగింది. ఈ విషయమై ప్రస్తావించగా మల్లి బాబు యాదవ్ సమాధానం ఇస్తూ, ఆనాడు జరిగిన రాజకీయ గొడవలలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నా ప్రమేయం లేకున్నా, కాంగ్రెస్ పార్టీలో చేరడం వలన, కేవలం పొంగిలేటి శీనన్న అనుచరుడుగా ఉండటం వలన అక్రమ కేసులు బనాయించ డం తో పాటు నా కుటుంబాన్ని మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో కీర్తిశేషులు,రాం రెడ్డి వెంకట్ రెడ్డి గారి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాతనే 2006లో నాపై బాంబు దాడి జరిగిందని వివరించారు. ఆ తర్వాత రాంరెడ్డి పార్టీలో నాకు ఎంతో ప్రాధాన్యమిచ్చి నన్ను ఒక సోదరుని లాగా చేరదీశారు. ఆ వ్యక్తిని జీవితాంతం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు. పొంగులేటి శీనన్న ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేశారో, ఆ రోజు నుండి బి ఆర్ ఎస్ పార్టీ శీనన్నపై , అనుచరులపై రాజకీయపు కక్ష సాధింపు ధోరణితో మానసికంగా శారీరకంగా అక్రమ కేసులు బనాయించి వేధించడం జరిగిందని, దానిలో భాగంగా నాటి ఎమ్మెల్యే, మంత్రి నన్ను ఒత్తిడికి గురి చేయడమే కాకుండా డిసిసిబి డైరెక్టర్ పదవి నుండి అక్రమంగా తొలగించడానికి ప్రయత్నిస్తే న్యాయస్థానం నుండి స్టే తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా గ్రామ మండల స్థాయిలో నన్ను నమ్ముకున్న ప్రజలు కార్యకర్తలపై అధికార పార్టీ అహంకారంతో దాడులు చేస్తే ఎదుర్కొనడం జరిగిందని వివరించారు. చావో రేవో తేల్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని, భగవంతుని ఆశీర్వాదం వలన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని, అప్పటివరకు అధికార పార్టీ అహంకారంతో చిత్రహింసలు పెట్టినవారిని, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ పదవికి మీరు నామినేట్ అవుతున్నారని, ప్రచారం జరిగింది కదా అడిగిన విలేకరుల ప్రశ్నకు పొంగులేటి శీనన్న విశ్వాసంతో నాకు ఎలాంటి బాధ్యతలు ఇచ్చినా తప్పక నిర్వహిస్తానని, నా తుది శ్వాస వరకు పొంగులేటి అనుచరుడుగా మిగిలిపోతానని తెలిపారు.

---

# సి డి ఎ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

**-ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేసిన తహశీల్దార్ సాంబశివుడు**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 10 :** మండల కేంద్రంలో చంద్రుపట్ల రోడ్డు లో టీజీఎమ్ ఆవరణం నందు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో బుధవారం 20 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లను తాహాశిల్దార్ పులి సాంబశివుడు, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు, సిడిఏ కార్యదర్శి రెవ పి.ఎనోష్ కుమార్ పంపిణీ చేశారు. ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమం సిడిఏ సంస్థ కార్యదర్శి పి ఎనోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ నిరుపేద మహిళలకు ఒక గొప్ప సువర్ణ అవకాశమని అన్నారు. తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధి కు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సి డి ఏ సంస్థ ద్వారా ఆరు నెలలపాటు శిక్షణ పొంది నైపుణ్యతను సంపాదించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయలు విలువగల కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగిందని ,ఇప్పటికీ వరకు మూడు బ్యాచ్ లకు శిక్షణ కార్యక్రమం పూర్తయ్యాయని తెలిపారు. బుధవారం నాలుగో బ్యాచ్ కు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామాజిక కార్యక్రమాలతో నిరుపేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం అభినందనియమని సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్ ను అభినందించారు. అనంతరం సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ కార్యదర్శి ఎనోష్ కుమార్ సంస్థ కార్యక్రమాలను వివరిస్తూ గత రెండు సంవత్సరాలుగా సిడిఏ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ని నడపడం జరుగుతుందని ప్రతి ఏటా రెండు బ్యాచ్ లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి బ్యాచ్ కి 20 మంది నిరుపేద,మధ్యతరగతి కుటుంబ మహిళలు ఉపాధి పొందుతున్నారని తెలియజేశారు. బుధవారం నాలుగవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన తాహాసీల్దార్ సాంబశివుడు కు సి డి ఎ సంస్థ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. సిడిఏ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఆదర్శవంతంగా నిలవాలంటే శిక్షణలో మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి నైపుణ్యవంతంగా నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రలీల ఎనోష్ ,కాటేపల్లి రజనీకాంత్, మట్టూరి జనార్ధన్ ,పోట్రు కిరణ్,సేవకులు తెల్లూరి రి సంజీవరావు, సుందర్ రాజు, టి.సంసోన్, జి.జీవన్ కుమార్,ఆల్కహాలిక్స్ ఎనానిమస్ సభ్యులు,మహిళలు,పలువురు పాల్గొన్నారు.

---

# బ్యాంకు కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని మీనవోలు గ్రామంలోని భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులకు బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం బనిగండ్లపాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ నక్కా.అభిషేక్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా సమాజంలో ఉన్నత చదువుల్లో,ఇతర వ్యవహారాలలో బ్యాంకులతో ప్రతి పని ముడిపడి ఉంటుందని తెలిపారు. ఇప్పటి నుంచే విద్యార్థులు బ్యాంకు అకౌంటు తీసుకొని నిర్వ హించు కున్నట్లయితే ఒకవైపు పొదుపుపై ప్రోత్సహించినట్లు, అదేవిధంగా బ్యాంకు కార్యకలాపాల పై అవగాహన వస్తుందని అన్నారు. 400 మంది విద్యార్థులు చేత బ్యాంక్ ఖాతాలను తెరిపించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు క్యాషియర్ గోపి,భాస్కర స్కూల్ కరెస్పాండెంట్ భట్లపెనుమర్తి.సూర్య నారాయణ,డైరెక్టర్ వెంకటేశ్వరావు,ప్రిన్సిపాల్ శ్రీదేవి,ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు,పాఠశాల సిబ్బంది,బ్యాంక్ సిబ్బంది పూర్ణ ,సోమశేఖర్ రెడ్డి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఎస్.బి.ఐ మేనేజర్ వసంత రాయ్‌కు ఘనసన్మానం





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని బనిగండ్లపాడు ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్ వసంతరాయ్ బదిలీ అయిన సందర్భంగా బుధవారం ఆయనను బనిగండ్లపాడు మాజీ సర్పంచులు ,నాయకులు,గ్రామ దీపికలు, ఖాతాదారులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబ్యాంకు వచ్చిన ప్రతి ఖాతాదారుని సమస్యలను విని పరిష్కార మయ్యే విధంగా కృషి చేశారని కొనియాడారు. ఖాతా దాలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నూతన మేనేజర్ అభిషేక్,మాజీ సర్పంచులు జంగా పుల్లారెడ్డి,యర్రమల శ్రీనివాస్ రెడ్డి,పెద్ద గోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి,యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి,రామకోట రెడ్డి, గుంటక వేణు, సాంబశివ రెడ్డి,కృష్ణ, ఖాతాదారులు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి



**బోనకల్, జూలై 10,సూర్య (మేజర్ న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బోనకల్ తహశీల్దార్ అనిశెట్టి. పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు లు పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ నళిన శ్రీ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వృక్ష సంపదను కాపాడటం అడవులను సంరక్షించడం మొక్కలు నాటి వాటిని పెంచడం ద్వారా పర్యావరణంలో వచ్చే మార్పులను నియంత్రించవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కళాశాల ఆవరణలో నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. కళాశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేనందున మొక్కల సంరక్షణకు గాను ట్రీ గాడ్స్ ను దాతలు వితరణ గావించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వున్నం రామకృష్ణ కోరారు. వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, ఎంపీ ఓ ఏపీవో కృష్ణవేణి గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 11 జూలై 2024

# మున్నేరు పై అంతర్ జిల్లాల బ్రిడ్జిని ప్రారంభించిన....మంత్రి పొంగులేటి

## –పాలేరు అభివృద్ధికి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉన్నారు....చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్న రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ఆయన హయాంలో పాలేరును సస్యశ్యామలం చేస్తారని పాలేరుని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నడుము బిగించారని కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని అజ్మీర్ తండ నుండి చిలుకోయలపాడు వెళ్లేందుకు మున్నేరుపై సుమారు 11 కోట్ల వ్యయంతో నిర్మించిన అంతర్ జిల్లాల బ్రిడ్జిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించడం సంతోష దాయమన్నారు ఈ బ్రిడ్జి వల్ల అంతర్ జిల్లాల ప్రయాణ సౌకర్యంతో పాటు రైతన్ననికి అన్ని విధాల ఉపయోగ పడుతుందని అన్నారు పాలేరు నియోజక వర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధిపై నడుం బిగించారని అతి త్వరలో సీతారామ ప్రాజెక్టు కాలును పూర్తి చేసి తిరుమలయపాలెం మహబూబాద్ జిల్లాల సరిహద్దులో పాలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామల చేసేందుకు 2500 ఎకరాల్లో 12 టీఎంసీల నీటి సామర్థ్యం గల రిజర్వాయర్ని నిర్మించబో తున్నారని అన్నారు పాలేరు ప్రజలు మంత్రి పొంగులేటిని ఆశీర్వదించడం అదేవిధంగా ఆయన పాలేరు పై అభివృద్ధి దృష్టి సారించడం సంతోషదా యకమని అన్నారు అనంతరం మండల పరిధిలోని అజ్మీర తండాలో హరితహారం లో భాగంగా మొక్కలు నాటారు ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో శేషాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ఉన్నం రాజశేఖర్ మండల నాయకులు గుగులోతు మోహన్ అజ్మీర మోహన్ తాటికొండ కిరణ్ పోట్ల కిరణ్ రాంరెడ్డి దాసరి సతీష్ జడల నగేష్ మండల యూత్ నాయకులు దూదిమెట్ల వెంకట్ బోడ చందు మహేష్ పెడమర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న రాజకీయం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి జూలై 10) పాలకులు యువతకు ఉద్యోగ, ఉపాధీ చూపటంలో నిర్లక్ష్యంతో యువశక్తి నిర్వీర్యం అవుతుందని, రాజకీయాలు యువత పెడ ద్రోవకు కారణమవుతుందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్వీ రాకేష్ విమర్శించారు. బుధవారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి మత్తుతో యువత ఆగం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు కుల, మతాల మంటలో యువతే సమిధలవుతున్నారన్నారు. యువతను సక్రమార్గంలో నడపాల్సిన పాలకులదేనన్నారు. యువతను చైతన్యం చేయటం ద్వారా హక్కులకు సాధించుకోవటం, దేశభక్తిని పెంపొందించడంలో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. యువతకువిద్యావైజ్ఞానిక, రాజకీయ తరగతులను మధిరోల జూల్కె 13,14 తేదిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వీటిని జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్, ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సురేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు శర వేగంగా పూర్తి చేయాలి

## –డీఆర్డీవో ఏపీడీ శ్రీదేవి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను శర వేగంగా పూర్తి చేయాలని డీఆర్డీవో ఏపీడీ శ్రీదేవి సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తో సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అమ్మ ఆదర్శ పాఠశాలలో పనుల జాప్యం ను సహించేది లేదని హెచ్చరించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి ముందుకు సాగాలని సూచించారు. అదే విధంగా వనమహోత్సవం ను చాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు.లక్ష్యం ను చేరాలని సూచించారు. గ్రామాలలో పారిశు ద్యం పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. మండలం టార్గెట్ 50 వేల మొక్కలు నాటేందుకు కార్యచరణ ను రూపొందించాలని సూచించారు.ఈ – కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య,మండల పంచాయతీ అదికారి శివ, ఈజీఎస్ ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు,టెక్నికల్ అసిస్టెంట్స్,పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేపల రైతు దినోత్సవం

## –మత్స్య శాఖ అధికారి ఆంజనేయస్వామికి
## –శాలువా కప్పి పుష్పగుచ్చం అందించిన
## –రాష్ట్ర యస్సీ మత్స్య రైతు సంఘం అధ్యక్షులు పెద్దపాక వెంకటేశ్వర్లు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాలులో జరిగిన కార్యక్రమంలో జాతీయ చేపల రైతు దినోత్సవం సందర్భంగా మత్స్య శాఖ అధికారి ఆంజనేయస్వామి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన రాష్ట్ర యస్సీ మత్స్య రైతు సంఘం అధ్యక్షులు పెద్దపాక వెంకటే శ్వర్లు.ఈ సందర్భంగా పెదపాక మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతిలో చాపల పెంపకం ద్వారా అభివృద్ధి సాధించాలని తెలియజేశారు.ఎస్సీ మత్స్య రైతు లు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు.రైతులు అదునిక పద్దతి లో చెపలు పెంపకం ద్వారా అభివృద్ధి సాధించాలని తెలియజేశారు.



# పదవి విరమణ పొందిన రవికి సన్మానం

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**



స్థానిక తెలంగాణ గురుకుల పాఠశాలలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్న కొదుమూరు రవి పదవి విరమణ పొందిన సందర్భంగా బుధవారం ఆ పాఠశాలలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తుడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. సంస్థ అభివృద్ధికి ఎనలేని సేవలందించారని తెలిపారు. దేశ విదేశాల్లో ఎందరో విద్యార్థులు స్థిరపడే విధంగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ప్రిన్సిపాల్ రమ, బీసీ గురుకుల ఆర్సిఓ సుశీల,విశ్రాంత ప్రిన్సిపాల్ లు ఇమ్మానియేల్, నాగభూషణం, సుశీల, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు చందులాల్, హరిలాల్, పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గిరిబాబు, జాతీయ విద్యార్థి సంఘ అధ్యక్షులు డాక్టర్ జి హరికిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల ప్రమాణాస్వీకారంను విజయవంతం చేయండి

## –పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ కన్వీనర్ బచ్చలకూరి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావు గురువారం ప్రమాణా స్వీకారం కార్యక్రమం ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సేవాదళ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. బుధవారం ఖమ్మం లో రాయల నాగేశ్వరరావు ను కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైద్రాబాద్ లో జరిగే ప్రమాణాస్వీకారం కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజినీ, యడవల్లి నాగరాజు లు ఉన్నారు.

# వనమహోత్సవంలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వనమహోత్సవంలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని నేల కొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.గురవయ్య సూచించారు.కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం వనమహోత్సవం కార్యక్రమం ను నిర్వహించారు.మొక్కలు నాటారు.పెరుగుతున్న కాలుష్యం ను నివారించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. దీని వలన జీవకోటి రాశులకు ఆయుషును పెంచుతుందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో తన వంతుగా భాగస్వామ్యులు కావాలని సూచించారు. మొక్కలు యెక్క ఆవశ్యకత ను వివరించారు.ఈ కార్యక్రమంలో పోగ్రామ్ అధికారి ఆర్.అమోస్, ఆధ్యాపకులు భరత్. సూర్యప్రకాష్ రావు, భాస్కర్,సోమేశ్వరరావు, ప్రమోదు, బాలకృష్ణ, రమాదేవి.అరుణ.పాషా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

## -మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ తెలిపారు. బుధవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ రకాల పూలు మొక్కలు, పండ్ల మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన గాలిలో ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని, ప్రమాదకరమైన కాలుష్యకారకాలు తొలగించబడతాయని అన్నారు. మొక్కలు నాటితేనే ముందు తరాలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోరాకులు సైదయ్య, ఉపాధ్యాయులు బత్తుల వెంకటేశ్వర్లు, రాఘవరావు, రాధాకృష్ణ ,శ్రీధర్ ,కస్తూరి, విజయలక్ష్మి, పుల్లయ్య, చంద్రప్రకాష్ ,వర్జినియా, రాంబాబు, నరసింహారావు, సులోచన, బీమ్ సింగ్ ,హతిరామ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- రోజు రోజుకి వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని, పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు బుధవారం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాల అధ్యాపకులు మొక్కలను నాటారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతు ఊహించని రీతిలో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని ఇదే పరిస్థితిలో కొనసాగితే మానవాళికి ప్రమాదమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు అయినా చెట్లు నరికివేతను నిలువరించకుండ పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయకుండా మనుషులు రోజువారి అవసరాల కోసం చెట్టు నరికేస్తూ పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతున్నారని అన్నారు, పర్యావరణ దినోత్సవ వేడుకలు ఒక్కరోజే కాకుండా నిత్యజీవితంలో అలవర్చుకోవాలని పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ కే రామయ్య అధ్యాపకులు ఎం శ్రీనివాసరావు జీకే చంద్రమౌళి విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు

# బోధించే వారు లేక చదువులు సాగడం లేదు




తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- జిల్లాలోని ఇప్పటికీ పలు ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేక చదువులు సాగడం లేదు. ఇప్పటికీ కొన్ని పాఠశాలల్లో చదువులు చెప్పే వారే కరవవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత నెలకొంటున్నప్పటికీ భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. మండల పరిధిలోని హైదర్ సాయి పేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యందు ఎస్సీ బీసీ ఎస్టీ నిరుపేద విద్యార్థులు చదువుతున్నందున ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు తరగతులు ల లో 160 మంది విద్యార్థులు కు ముగ్గురే ఉపాధ్యాయులు ఉన్నందున ఇంకా ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఆ గ్రామానికి చెందిన దాసరి. గురు ప్రసాద్, దాసరి. సురేష్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

# వైరాలోని ప్రభుత్వ జూనియర్కళాశాలకునూతన భవనాన్ని నిర్మించాలి

## -పీడియస్ యు. డిమాండ్



వైరాసూర్యమేజర్ న్యూస్:- పీడియస్ యు. వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలని సందర్శించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. ప్రభుత్వాలు మారిన ఎమ్మెల్యేలు మారిన అధికారులు మారిన వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించ ౕడంలో వైఫల్యం చెందారు కళాశాలలో ఒకేషనల్ బిల్డింగ్ లో విద్య కొనసాగిస్తున్నారు ఆ బిల్డింగ్ ఎప్పుడు కూలిపోయింది తెలియదు. వర్షం వస్తే ఆ గదిలో తడుచుకుంటూ విద్యార్థులు విద్య కొనసాగిస్తున్నారు .కళాశాల పరిస్థితి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తే .అధికారులు అంత కూడా ఫండ్స్ రాలేదు మా చేతుల్లో ఏం లేదు అని చేతులు దులిపేసుకుంటున్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద దృష్టి పెట్టాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒకేషనల్ నూతన బిల్డింగును ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు .ఆ వర్షం వస్తే కళాశాల గ్రౌండ్ లో మురికి నీటి తో నిండి పోతుంది,తరగతి గదులు కురుస్తూ ,బాత్రూమ్స్ సరిగ్గా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కానీ ఈ ప్రభుత్వాలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల వైపే ఆలోచన చేస్తున్నాయి తప్ప, ప్రభుత్వ విద్యాసంస్థలను బలపేతం చేయడంలో నిరాశ చూపిస్తుంది. ఇప్పటికైనా ఒకేషనల్ బిల్డింగును ఏర్పాటు చేయాలని అన్నారు .పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలి హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి గురుకులాలకు సొంత బిల్డింగును ఏర్పాటు చేయాలి వైరా మండల కేంద్రంలో ఉన్న వోకేషనల్ నూతన బిల్డింగును ఏర్పాటు చేయాలని వైరా ఎమ్మెల్యే గారు తక్షణ స్పందించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యను పరిష్కరించడం ఎడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు మణికంఠ వైరా మండల అధ్యక్ష కార్యదర్శులు వంశి ఉపాధ్యక్షులు సాఫియా రమ్య రఘు కృష్ణ తిరుమల రావు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ ఫైల్స్ పై ఆరా...

## -పనిలో జాప్యం ఉండొద్దు



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్).. ప్రజాసమస్యల పరిష్కరించే పనిలో ఏమాత్రం జాప్యం ఉండొద్దని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. తహశీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డ్ గదులను పరిశీలించి పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ రాంబాబు,డిప్యూటి తహశీల్దార్ రాగం.ఎర్రయ్య లతో సమావేశంమై ధరణి పెండింగ్ ఫైల్స్ వివరాలను అడిగితెలుసు కున్నారు. భూసమస్యలను పై వచ్చిన రైతులకు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎన్ని వాటిలో పరిష్కరించినవి ఎన్ని ఉన్నాయి అంటూ ఆరా తీశారు. పెండింగ్ వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## - టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు



సూర్య మేజర్ న్యూస్ :- ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు అన్నారు. 2022 నుండి పెండింగ్ లలో ఉన్న డిఎలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ వల్లంకొండ రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్సిని అమలు చేయాలని, బదిలీలు అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, గురుకుల పాఠశాలల సమయపాలన మార్చుతూ విడుదల చేసిన జీవో శాస్త్రీయంగా లేదని నిపుణులు ,మేధావుల ఉపాధ్యాయ సంఘం నాయకుల అభిప్రాయాలు తీసుకొని పాఠశాల సమయాన్ని ఉపాధ్యాయులకు అనువుగా ఉండేవిధంగా మార్పు చేయాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో స్కావెంజర్ లేక పాఠశాలల్లో పరిశుభ్రత కొరవడిందని ప్రభుత్వం చొరవ చూపి వెంటనే స్కావెంజర్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బిప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు .రామకృష్ణ జిల్లా నాయకులు సదాబాబు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాల్ రావు కోశాధికారి కె. రమేష్ మండల కమిటీ సభ్యులు చిన్న రంగారావు పీ.పుల్లారావ్ ఎం. నారాయణ ,జి శ్రీనివాసరావు ,పివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి గ్రామ పంచాయతీ సిబ్బంది

## -ఖమ్మం కలెక్టరేట్ ఎదుట
## -పెండింగ్ వేతనాల కోసం ధర్నా

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**

పల్లెలు శుభ్రంగా ఉంచే గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం అలసత్వం పట్ల ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు, మల్టీ పర్పస్ విధానం రద్దు, కనీస వేతనాలు అమలు తదితర అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు, ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ,తోట రామాంజనేయులు, ఏఐటియుసి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఏఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య లు ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల్లో సుమారు 2 నుండి 6 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2023 జులై, ఆగస్టు నెలలో కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం 34 రోజుల పాటు నిరవధిక సమ్మె చేయటంజరిగిందని. అప్పటి రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక సంఘాలన్నింటిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో నాడు సమ్మె విరమించటం జరిగిందన్నారు. ఆ సందర్భంగా కార్మికులందరికి జీవితబీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు కల్పిస్తామని మెమోనెం.4978/సిపిఆర్ ఆర్/డి2/2019-1, తేది:14. 08.2023 నాడు మెమో జిల్లా డిపిఓ కి పంపించటం జరిగింది. కానీ నేటికి జిల్లాలో పంచాయతీ సిబ్బందికి జీవిత బీమా సౌకర్యం కల్పించకపోవటంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో ట్రాక్టర్ మరియు ఇతర ప్రమాదాల్లో కార్మికులు మరణించటం జరిగిందన్నారు. కానీ వారికి ప్రభుత్వంనుండి ఎటువంటి బీమా సౌకర్యం అందలేదని. అదే విధంగా కార్మికులందరికి 1వ పే కమీషన్ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ ప్రకారం రూ.19వేలు వేతనంగా చెల్లించాలని ఆ లోపు జి.ఓ.నెం. 60



ప్రకారం స్వీపర్లకు రూ.15600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిలకలెక్టర్లకు రూ.19,500లు ఇవ్వాలని, జి.ఓ.నెం.51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కెటగిరీలన్నింటిని యధావిధిగా అమలు చేయాలని, ప్రమాదంలో మరణించి కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి కూడా 5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు, కార్మికులందరికి ఇయస్ఐ, పిఎఫ్, వారాంతపు, పండుగ, జాతీయ, ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామ పంచాయితీ అవసర ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవాలని, ట్రాక్టర్ డ్రైవర్లందరికి పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతల యూనిఫాం, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక మంత్రులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని లేని యడల తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పంచాయతీ కార్మికవర్గం సమ్మెకు వెళ్ళటానికి సమాయత్తం అవుతుందని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు జి.ఓ.నెం.51ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరీలన్నింటిని యధావిధిగా కొనసాగించాలి.విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి పది లక్షలనష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలి. ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకానికి రూ.5,00,000/- లకు పెంచాలని 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికులను






తీసుకోవాలి. ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికి సమాన వేతనాలు ఇవ్వాలి.పి.ఎఫ్., ఇయ, ప్రమాద బీమా, గ్రాట్యుటీ, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ. 30,000/- లు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని. వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, జాతీయ,ఆర్జిత సెలవు దినాలు అమలు చేయాలని. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించాలని.సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్, సరిపడ చెప్పులు,సబ్బులు,నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సబ్ ట్రేజరరీ ఆఫీసుల ద్వారా వేతనాలు చెల్లించాలని లేదంటే రానున్న రోజుల్లో నిర్వధిక సమ్మె చేయడానికి సిద్దం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు సి.హెచ్. సీతామహాలక్ష్మి, ఏఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, ఏఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్.నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు జి.రాందాస్, యం. రాజగోపాల్, మంగిలాల్, కృష్ణారెడ్డి, రాజశేఖర్, మహేష్, రామకృష్ణ, ముత్యా ల రావు, వెంకటేశ్వర్లు, విజయ్ , రేణుకా, ఉపేంద్రమ్మ,భద్రమ్మ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్‌కు కృషి చేసిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**



గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణంలో ధంసలాపురం వద్ద ఎగ్జిట్ మార్గం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆ సమస్య పరిష్కా రానికి కృషి చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని బుధవారం ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కీలక హైవే నిర్మాణంలో ఎగ్జిట్ మార్గం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విన్నవించగా.. తనవంతుగా కీలక కృషి చేసినందుకు మంత్రికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్ రావు, 23వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీషా అంజిరెడ్డి, కార్పొరేటర్ మదూరి ప్రసాద్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ హోమ్స్ అధినేత దేవరపల్లి శ్రీనివాసరెడ్డి (డీఎస్సార్), మందడపు రామకృష్ణా రెడ్డి, శ్రీరామ్ హిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బెల్లం మనోహర్ రావు, నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, మదూరి సైదారావు, రామకృష్ణాపురం, పందిళ్ళపల్లి ముఖ్య నాయకులు, 16, 18, 21, 23 వ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

## - వైరాశాసనసభ్యులు రామదాస్ నాయక్

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**



వైరా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం జరిగింది బుధవారం జూనియర్ కాలేజి వన మహోత్సవం" కార్యక్రమం లో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్. పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు. దేశానికి రెండు కళ్ళు పర్యావరణం చెట్లేనని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తద్వారా వాటిని పరిరక్షించాలని కూడా తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మంగా తీసుకొని వనమహోత్స కార్యక్రమాలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని మొక్కలు నాటాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కమీషనర్ చింతా వేణు. సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మిట్టపల్లి నాగి శీలం వెంకట నర్సిరెడ్డి ఏదునూరు సీతారాములు సూర్యదేవర శ్రీధర్ పమ్మి అశోక్ బొళ్ల గంగారావు కట్ల రంగారావు కట్ల సంతోష్ మండల ప్రభుత్వ అధికారులు, ఫారెస్ట్ రేంజర్, ఫైర్ ఆఫీసర్ తహసిల్దార్, యంఈవో.యండీఓ.కౌన్సిలర్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ %ఉ% సిబ్బంది, విద్యార్థులు, వార్డు ఆఫీసర్స్, మెప్మా ఆర్.పి. లు, మున్సిపాలిటీ సిబ్బంది, గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

# రఘునాథ పాలెంలో లోకాయుక్తా అధికారి పర్యటన

**-గతంలో జరిగిన అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ**

**-అదే స్థలంలో నేషనల్ హైవేకు అనుమతి**

**-అధికారుల సమన్వయ లోపం తోనే సమస్యలు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రఘునాడపాలెం మండలంలోని చింత గుర్తి, కోయ చెలక రెవెన్యూ గ్రామాల పరిధిలోని పీర్ల గుట్టను అనుమతులకు మించి అక్రమంగా తవ్వి , మట్టిని తరలించుకొని పోతున్న విషయమై వచ్చిన ఫిర్యాదు పై గతంలో నే విచారణ తలపెట్టిన లోకాయుక్త విచారణ అధికారి మ్యాత్యు కోషి బుధవారం నాడు రఘునాథపాలెం మండలంలో మరోసారి పర్యటించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ చేసిన ఫిర్యాదులపై విచారణ జరిపిన సందర్భంగా ఫైన్ విధించిన ఉదంతం విధితమే . కాగా ప్రభుత్వం మారిన మారని అక్రమార్కుల వైఖరి , అధికారుల సమన్వయ లోపం కారణంగా నేషనల్ హైవే కోసం పీర్ల గుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు పక్క దారి పడుతున్న విషయమై మరోసారి విచారణ నిర్వహించడానికి రఘునాథపాలెం మండలం లో పర్యటించి , ఆయన విచారణ చేపట్టారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ , ఏడి మైన్స్ , మండల తాసిల్దార్ , సర్వేయర్ లు వెంట రాగా లోకాయుక్త విచారణ అధికారి మ్యాత్యూకొషి విచారణ తలపెట్టారు. స్థానిక వివిధ శాఖ అధికారులు ఎక్కడ నుంచి ఎక్కడ వరకు అనుమతులు ఇచ్చారు ? అనే విషయంపై స్పష్టంగా వివరణలు ఇవ్వకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా అనుమతి ఇచ్చిన చోట కాకుండా మరోచోట త్ర వ్వకాలు జరగకుండా ,సరిహద్దులను నిర్ణయించి , చెక్ పోస్ట్ లను ను ఏర్పాటు చేయాలని తన వెంట వచ్చిన అధికారులను ఆయన సూచించారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రూ నాయక్ మాట్లాడుతూ కొందరు అక్రమార్కులు మట్టి మాఫియాగా తయారై , ఒక చోటా అనుమతులు తీసుకొని మరోచోట అక్రమంగా మట్టిని త్రవ్వుతూ తరలించుకొని పోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు సమన్వయ లోపంతో మిన్న కుండి పోతున్నారని విమర్శించారు. గతంలోనే ఫైన్ వేసినప్పటికీ , నేషనల్ హైవేకు అప్పగించిన అక్రమార్కుల వైఖరి ఏ మాత్రం మారలేదని , లోకాయుక్త తో పాటు స్థానిక మైన్స్ , సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ , తాసిల్దార్ వంటి అధికారులు దీనిపై దృష్టి సారించి , తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడి సమస్యలను పరిష్కరించకుండా కొత్తా గా అనుమతులు మంజూరు చేయకూడదని పేర్కొన్నారు . ఇదిలా ఉండగా ఇక్కడ తమకు భూములు ఉండగా తమ భూముల్లో కూడా అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారని , సరిహద్దులను నిర్ణయించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ఫలితంగా తాము అనేక సమస్యలు ఎదుర్కోవటంతో పాటు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తూ బాధితులు ఖాజా అబ్దుల్ రెహమాన్ , జావిద్ పాషా , జూనెద్ పాషా , ముజా హిద్ పాషా, వహీద్ పాషా లు లోకాయుక్త విచారణ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్ , ఉపేంద్ర బాయి, డి. నాగేశ్వరరావు, షేక్.నజిమా , కిషన్ నాయక్ ,రవీందర్ నాయక్ ,వీరన్న నాయక్ పాల్గొన్నారు.

# బోడా శ్రావణ్ మాతృమూర్తికి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి ఘన నివాళి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



కాంగ్రెస్ నాయకులు బోడా శ్రావణ్ మాతృమూర్తి గుండెపోటుతో హఠాన్మరణం చెందగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బోడా శ్రావణ్ ను ఓదార్చి.. మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని సూచించి.. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, యువ గోపి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర సాయి శ్రీధర్ వర్ధంతికి హాజరై నివాళులు అర్పించిన పగడాల



**సూర్య మెజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాను కొండ రాధా కిషోర్ కుమారుడు మానుకొండ పవిత్ర సాయి శ్రీధర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి యొక్క వ్యవసాయ క్షేత్రంలోని సమాధి వద్ద ఘన నివాళులు అర్పించిన ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు....వారితో పాటుగా ఖమ్మం నగర ప్రచార కార్యదర్శి షేకీన,21 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఉస్మాన్ ఉన్నారు...

## భారీ కొండ చిలువ హతం

**నేలకొండపల్లి సూర్య మెజర్ న్యూస్**



రైతులు పనులు చేస్తుం డుగా భారీ కొండ చిలువ ప్రత్యక్షమైంది. రైతులు తెలి పిన వివరాలు ఇలా ఉన్నా యి.మండలం లోని మంగాపురం తండా కు చెందిన ధరావత్ సుకు అనే రైతు బుధవారం పొలం లో పైపులైన్ పనులు చేస్తున్నారు.పొలంలో గాడి తీస్తుండుగా ముళ్ల పొదలలో ఒక్కసారిగా భారీ కొండచిలువ కనిపించింది. రైతులు కంగారుపడ్డారు. ప్రమాదం నుంచి రైతులు తప్పించుకున్నారు. దాదాపు 7 అడుగుల పొడవు ఉన్న భారీ కొండ చిలువ ను రైతులు అంతా కలిసి చంపేశారు.

## విద్యార్థుల సమస్యను తీర్చిన ఎమ్మెల్యే



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి ఎస్సి కాలనీ పాఠశాల సమస్య సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయ దృష్టికి తీసుకెళ్లడంతో పాఠశాల సమస్యకు పరిష్కారం లభించింది. పెనుబల్లి ఎస్సీ కాలనీ లోని యుపిఎస్ పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రాగణం వర్షపు మీరు నిల్వ చేరడంతో పాఠశాలకు వెళ్లినందుకు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థుల ఎదుర్కొనే సమస్యను చరవాణి ద్వారా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దాయనంద్ కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ లకు తెలియజేయడంతో వెంటనే స్పందించి పాఠశాల సమస్యను పరిష్కరించాలని స్థానిక కాంగ్రెప్ పార్టీ నాయకులు పోట్లపల్లి వెంకటేశ్వరరావుని అదేశించి పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వకుండా గ్రావెల్ మన్ను ని తరలించి చదును చేశారు. విద్యార్థుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే రాగమయికి విద్యార్థులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే విధంగా వియం బంజర్ జడ్పీహెచ్ స్కూల్ ఆవరణంలో కూడా చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు నిలిచి చిన్న చెరువుని తలపించే విధంగా ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను కూడా పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అన్నప్రసన్న వేడుకకు హాజరైన పగడాల దంపతులు

**సూర్య మేజర్ న్యూస్....**



చిలకల వెంకట నర సయ్య సైదమ్మ మనవ రాలు(చిలకల క్ష్మీనారా యణబికృష్ణవేణి ల కుమార్తె) మణికర్ణిక అన్నప్రసన్న వేడుకకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ వెంకన్న, ఖమ్మం నగర ప్రచార కార్యదర్శి షకీనా, 21వ డివిజన్ ఇన్చార్జ్ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాధేశ్యామ్ తివారికి నివాళి అర్పించిన పగడాల



**సూర్య మేజర్ న్యూస్....**

ఖమ్మం నగరం లో కామాన్ బ జార్ వాసి రాధే శ్యామ్ తివారి మరణించగా వారి భౌతికాయానికి పూలమాలలతో నివాళులర్పించిన ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు......ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ప్రచార కార్యదర్శి షకీన,21డివిజన్ BRS ఇన్ చార్జి షేక్ ఉస్మాన్ తథితరలు పాల్గొన్నారు..

# అశ్వాపురం మండలం గ్రామపంచాయతీ గ్రామ సభ



–సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– అశ్వాపురం గ్రామపంచాయతీ గ్రామసభ లో ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ కి, సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సిపిఐ అశ్వాపురం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై చెరువులు ,కాలువలు పొంగిపొర్లుతున్నాయని,గ్రామాల్లో రోడ్ల వెంట ,ఇండ్ల వెంట ,పాములు తేళ్లు సంచరిస్తున్నాయని, గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రధానంగా, ఆర్.సి.యం చర్చి దగ్గర నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ఉన్న రోడ్డు గుంటలు పడి మరి అధ్వానంగా తయారయిందని, అలాగే ఎస్సీ కాలనీలోని సాయిబాబా గుడి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో వర్షపు నీరు చేరడం, ఎదురుగా ఉన్న రోడ్డు మీద కూడా సైడ్ కాలువ లేకపోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లల్లో నుంచి వచ్చే వాటర్ కూడా జామ అవడం, కలవ బజార్ లోని మహాలక్ష్మి స్తంభాల గుడి పక్కనే ఉన్న అంగన్వాడి స్కూల్ రెండు వైపులా సైడ్ కాలువలు ఉండడం వల్ల దాంట్లో వర్షపు నీరు చెత్త చదరం చేరి దోమల స్వైర విహారం చేస్తున్నాయన్నారు. వెంటనే బ్లీచింగ్ చల్లించాలని, అంగన్వాడి స్కూల్ ఎదురుగా ఉన్న సైడ్ కాలవల్ల చిన్నపిల్లలు ఆ కాలువ దాటలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వెంటనే ఆ కాలవపై తూర వేసి మట్టి పోయించాలని, వెంటనే పారిశుద్ధ పనులు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో కాలువలు శుభ్రం చేయాలని ,పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని,పెద్ద వర్షం వస్తే కాలువలు శుభ్రం లేకపోవడంతో రోడ్లపై నీరు చేరుతుందని, కాలువలు శుభ్రం చేయాలని, వర్షం వస్తే ఇబ్బందిగా మారుతున్నాయని కావున సైడ్ కాలువలు శుభ్రపరచాలని విజ్ఞప్తి చేశారు. కొత్తనీరు చేరడం వలన బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, క్లోరినేషన్ చేయాలని వారు కోరారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామ సభలో ఎంపీడీవో వరప్రసాద్, గ్రామపంచాయతీ సెక్రెటరీ కృష్ణ చైతన్య లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, రాయపూడి రాజేష్,సిపిఐ అశ్వాపురం మండలం కార్యవర్గ సభ్యులు, ఈనపల్లి పవన్ సాయి, చింతల నరేష్, లక్ష్మణ్, రాము, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గొగ్గల పెద్ద గోవిందు మృతి





–నివాళులర్పించిన నాయకులు

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పోలారం గ్రామ కమిటీ సభ్యులు గొగ్గల పెద్ద గోవిందు బుధవారం ఉదయం అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పెద్ద గోవిందు భౌతికకాయం పై యర్ర జెండాకప్పి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తుపాకుల నాగేశ్వరావు మాట్లాడుతూ గోవిందు మరణం పార్టీకి, ఈ ప్రంతా పేద ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయన కుటుంభ సభ్యులకు, బంధువులకు సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో న్యూడెమోక్రసి మండల నాయకులు కల్తీ సీతారాములు, నాయకులు మోడెం వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జటంగి వెంకన్న, పందిర్లపల్లి వీరన్న, నాయకులు పందిళ్ళపల్లి శ్రీను, యాకస్వామి, మాజీ ఎంపిటిసి పాయం పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కీమ్ వర్కర్లను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలి

- సిఐటియూ డిమాండ్
- జూలై 10 కార్మికుల డిమాండ్స్ డేసందర్భంగా సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా.






కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికుల తిరుగుబాటుగా జూలై10న దేశవ్యాప్త కార్మికుల డిమాండ్స్ డే ని జరపాలని సిఐటియూ అఖిలభారత పిలుపు మేరకు తహశీల్ దార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు. సిఐటియూ మండల నాయకులు కొమరం కాంతారావు మాట్లాడారు. స్కీమ్ వర్కర్లుగా వున్న అంగన్ వాడీ,ఆశా, మ్డిడ్డేమ్నిల్, విఓఏ, ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో చావు తప్పి కన్నులొట్ట పోయిన విధంగా అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల పైనదాడి చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలు వేగవంతం చేసిందని విమర్శించారు. జాతి సంపదనం ప్రైవేటు వ్యక్తులు కట్టబెట్టేందుకుబొగ్గు బ్లాక్ ల వేలం ప్రక్రియను ప్రారంభించిందని దీనివల్ల బొగ్గు పరిశ్రమ మరియు బొగ్గు ఆధారిత విద్యుత్తు ఇతర ఉత్పత్తి రంగాలు మొత్తం దెబ్బతిని పోతాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలకు ముడిసరుకు సంబంధించిన ప్రకృతి వనరులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని బలహీనపరుస్తుందని విమర్శించారు. లేబర్ కోడ్లను అమలు చేయటం ద్వారా కార్మిక హక్కులన్నీటిని బలహీనపరుస్తున్నారని సిఐటియు విమర్శించింది. పార్లమెంటు ఎన్నికల్లో 60 సీట్లు తగ్గించి బిజెపి విధానాలను ప్రజలు తిరస్కరించారని అయినప్పటికీ మిత్రుల సహకారంతోటి అధికారాన్ని చేపట్టిన మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని, కార్మిక సంక్షేమాన్ని ప్రారంభించే గాలికి వదిలేసారని విమర్శించారు. కనీస వేతనం రూ 26,వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఆర్థిక వ్యవస్థకు ,దేశం అభివృద్ధికి కీలకమైన ఉత్పత్తి రంగాన్ని, ఉత్పత్తి ఆధారిత పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం, అటువంటి సంస్థలకు రాయితీలను కోత పెట్టడం చేయటం ద్వారా బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ ప్రక్రియను వేగవంతంగా అమలు చేస్తుందని దీన్ని ప్రతిఘటించాల్సిన అవసరం కార్మిక వర్గం పైనే ఉందని గుర్తు చేశారు. ఎన్ డి ఏ ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ అనుకూల విధానాలతో అమలవుతున్నాయని సిఐటియు పేర్కొన్నది. ధరలను నియంత్రించటం, ఉపాధి కల్పించడం, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి సమస్యలను పక్కదారి పట్టిస్తుందని సిఐటియు పేర్కొన్నది. మతోన్మాద విధానాలకు ఎన్నికల్లో తిరస్కరణ వచ్చినప్పటికీ అదేవిధానాలను ప్రజల మీద రుద్ది దేశ వాస్తవిక సమస్యలను కేంద్ర బిజెపి ప్రభుత్వం విస్మరిస్తుందని సిఐటియు పెర్కొన్నది. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు చేయాలని ,గ్రామ పంచాయతీ కార్మికులు, హాస్టల్ వర్కర్లకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐకెపి వివోఏలకు ముఖ్యమంత్రి కి హామీ మేరకు రూ 18వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియూ మండల నాయకులు భవాని, మంగతాయారు, సుజాత, సావిత్రి, తాటి లక్ష్మి భద్రకళ, రమాదేవి, సారక్క, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణమ్మ దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలం పీవీ కాలనీ మల్లారం గ్రామంలో కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నందు బొగ్గుగని మణుగూరు బ్రాంచ్ ఐఎన్టియూసి ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణం రాజు మాతృమూర్తి సూర్యనారాయణమ్మ దశదిన కర్మలకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోమణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.





# ఎల్లో రెడ్ కార్డు విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



**–టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – ఎల్లో రెడ్ కార్డు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం డిమాండ్ చేసారు. బుధవారం కొత్తగూడెం ఏరియాలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా కాపుకృష్ణ, కుసానా వీరభద్రం మాట్లాడుతూ కార్మికులు కార్మిక సంఘాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేస్తూన్నామన్నారు. ఇబ్బందులలో ఉన్న కార్మిక వర్గనికి సపోర్టుగా నిలవవలసిన యాజమాన్యం ఈ సమయంలో ఇటువంటి సర్క్యులర్లను తీసుకొస్తూ ఇంకా ఇబ్బందికి గురి చేయాలనీ చూస్తున్న ప్రయత్నం వెంటనే మానుకోవాలని కోరారు. కార్మికులు సూపర్ వైజర్స్ మీద క్రమశిక్షణ చర్యలు భాగంగా ఎల్లో, రెడ్ కార్డువిధానాన్ని వెంటనే విరమించుకోవాలని,ఈ విధానం వల్ల సింగరేణిలో పారిశ్రామిక అశాంతి ఏర్పడుతుందన్నారు. సింగరేణి యాజమాన్యం ఇలాంటి వింత పోకడలకు పోకుండా సింగరేణిలోని రక్షణ చర్యలను పెంపొందించాలని, యూనియన్ ల నుండి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్ని యూనియన్ల తోటి మీటింగులు కండక్టు చేయాలని కోరారు. గత 6నెలలుగా మైన్ సేఫ్టీ కమిటీ మీటింగులు, ఏరియాసేఫ్టీ కమిటీ మీటింగ్ లు, రీజినల్ కమిటీ మీటింగ్ లు లేవని ట్రయ్ పార్టైడ్, బై పార్టైడ్ కంపెనీ లెవెల్ సేఫ్టీ మీటింగ్ లు లేకుండా కార్మికుల మీద కక్ష సాధింపు అవాలంభించడం మానుకోవాలన్నారు. ఇప్పటికే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని యూనియన్లు కార్మికులు పోరాటం చేస్తూ నిరాశతో ఉన్నారని, ఈ సమయంలో ఇటువంటి లేనిపోని ఆలోచనలతో కార్మికులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఎల్లో రెడ్ కార్డు విధానాన్ని రద్దు చేయకపోతే తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నది అని అన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ కమిటీ మెంబర్స్ వాసికర్ల కిరణ్, కాగితపు విజయ్ కుమార్, ఫిట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ తిరుపతయ్య, సూరజ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్పొరేట్ సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – సింగరేణి సేవాసమితి ద్వారా ఇచ్చే శిక్షణా కోర్సుల నిర్వహణ పై సమీక్ష సమావేశము సింగరేణి ప్రధాన కార్యాలయము లో సింగరేణి సేవాసమితి కార్పొరేట్ వారి అద్వర్యం లోని సింగరేణి సేవా సేవా కొ-ఆర్డినేటర్స్ తో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించబోయే కోర్సుల గురించి ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజిఎం పర్సనల్ కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కార్పొరేట్ సేవా సమితి ద్వారా సింగరేణి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి ద్వారా శిక్షణ ఇచ్చే కోర్సుల వివరాలను గురించి చర్చించారు. ఆసక్తి గల నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, మగ్గం, బ్యుటిషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి, ఫ్యాబ్రిక్ పెయింటిగ్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్ కోర్సుల ను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నేర్చుకున్న వృత్తులలో నైపుణ్యత అందుపుచ్చుకొని స్వయం ఉపాది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, సేవా కొ-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవ సెక్రటరీ మునీల, సేవ కొ-ఆర్డినేటర్స్ సుజాత, మీనా కుమారి, పుష్ప లత, రమాదేవి, హిమ బిందు, అరుణ, స్వర్ణలత, వహిద, దీప పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా జనక్‌ప్రసాద్

**- ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా బుధవారం అంజయ్య భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హైదరాబాదులోని నారాయణగూడలో గల ఐఎన్టియుసి కేంద్ర కార్యాలయమునకు వెళ్లి అక్కడి నుండి ఆర్టిసి క్రాస్ రోడ్ అంజయ్య భవన్ వరకు భారీ ర్యాలీగా నిర్వహించారు. జనక్‌ప్రసాద్ చాలాకాలం నుండి ఐఎన్టియుసిలో బాధ్యతలు నిర్వహిస్తున్నందున వారికి వేతనాల సలహా మండలి చైర్మన్‌గా నియమించడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. అసంఘటిత కార్మికులకు న్యాయం చేకూరేలాగా ఈ పదవిలో వారు న్యాయం చేస్తారని తెలియజేశారు. వారికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి నుండి, పూలమాలతో శాలువతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి.సత్తార్ పాష, శనగరపు కుమార్, కే.నట్రాజ్, డి.శంకర్ బాబు, ఎన్.రామారావు, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్కే.గౌస్, బ్రాంచ్ కార్యదర్శి క్రాంతికుమార్, సకినాల సమ్మయ్య, నాగమోహన్, దాసరి రవీందర్, టి.రమేష్, కే.నాగేశ్వరరావు, శ్రీనివాస్, రషీద్, సీతారామరాజు రవిశంకర్, రవిచందర్, మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నిరు.



# ఘనంగా జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగల పుట్టినరోజు వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉద్యమకారుడు దిండిగల రాజేందర్ పుట్టినరోజు వేడుకలను టీ టైప్ మున్నీర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నీర్ కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోరేం చంద్రశేఖర్, తాడూరి రజాక్, బానోత్ రవి, బిఆర్ఎస్ మండల పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క మధు పార్టీ ఆర్గనైజర్ సెక్రటరీ లావుడియా పూర్ణ, మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, భానోత్ శ్రీకాంత్ నాయక్, చిర్రవెంకన్న, ఎర్రబడీ శ్రీను, రసూల్, తరాల దాము, సునీల్, తరాల మహేష్, రాజవరపు మురళి, లావుడియా వెంకటేష్, జాను, తదితరులు పాల్గొన్నారు.



# గండుగులపల్లిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి గండుగులపల్లిలో బుధవారం రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్.వి.వేణుగోపాలచారి మాట్లాడుతూ విద్యుత్కు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించి తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. ఈ వేదిక నుండి ముఖ్యంగా రైతులు విద్యుత్ శాఖకు సంబంధించి ఖాళీలను భర్తీ చేయడం, పామాయిల్ తోటలలో ఉన్నటువంటి లైన్లను మార్చడం గురించి చర్చించారు. ఈ ఫోరంలో మెంబర్ టెక్నికల్ కె.రమేష్, చరందాస్ నెంబర్ ఫైనాన్స్, నరేందర్ నెంబర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిత పాల్వంచ డిఈ నందయ్య, ఏడిఈ బి.వెంకటేశ్వర్లు, ఏఈలు మహేష్, సాయికిరణ్, సంతోష్, వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది హాజరయ్యారు.



# కరుణించని అధికారులు,దయ చూపని ప్రజా ప్రతినిధులు

-వారి బాధ ఎవరికి చెప్పుకుంటే తీరుతుంది?
-ఏం.ఎల్.ఏ,మారిన, అధికారులు మారిన పట్టించుకోని దీన పరిస్థితి
-పేరుకు మాత్రమే మున్సిపాలిటీ,..రోడ్డు లేక పట్టించుకోని నాథుడే లేక శూన్యం
-రోడ్డు లేక నడిచే దారి పూర్తిగా జలమయంమై ప్రజలు ఇబ్బందులు.
-కలెక్టర్,మున్సిపాలిటీ అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు
- పలుమార్లు పత్రిక ప్రకటనలో తెలిపిన పట్టించుకోని శూన్యం మైన పరిస్థితి







పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం నెహ్రూ నగర్ ( కె.ఎల్.అర్ డిగ్రీ కళాశాల వెనుక సైడ్) పేరుకు మాత్రమే మున్సిపాలిటీ కానీ అభివృద్ధికి నోచుకోక నడుచుటకు రోడ్డు లేక నడిచే దారి కూడా పూర్తిగా వర్షంతో జలమయం మై చిన్న పాటి మిని ట్యాంక్ బండ్ నీ మరిపిస్తున్న పరిస్థితి. గత ఏడాది నుండి అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోలేదు. ప్రజా ప్రతినిధులకు తెలిపిన ఉపయోగం లేదు. ఏమి చేస్తే మా బాధ అర్దం చేసుకుంటారుని స్థానికులు వాపోతున్నారు. స్థానికులు కొందరు మున్సిపల్ అధికారులను కలిసి రోడ్డు పరిస్థితి ఏంటి చాలా ఇబ్బందిగా ఉంది చాలా రోజులు అవుతుంది. మీకు ఫిర్యాదు చెసి అని అడుగుతే, నిధులు అమలు కలేదుని కొందరు, నిధులు వచ్చాయి కానీ టైం పడుతుందినీ ఇంకొందరు చెప్తున్నారు. అసలు నిధులు వచ్చాయా లేదా? మా పరిస్థితి ఏంటి వర్షం పడితే పిల్లలు స్కూల్ కి వెళ్ళుటకు ఆటోలు కూడా రాలేనంతగా నీళ్లు నిండి ఉంటున్నాయి. ఉద్యోగులు బైక్ ల మీద పోలేని పరిస్థితి,పోనీ కీలో మిటర్ నడిచి రోడ్డు వరకు వెళ్లి ఆటో ఎక్కుదాం అంటే నిండా మునిగే స్థితి,మా బాధ ఎవరికి చెప్పులిని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఒక పక్క గాలి దుమ్ముకు కరెంట్ తీగలు నీటిలో పడుతున్నాయి. కలెక్టర్,స్థానిక యం.ఎల్.ఏ మున్సిపాలిటీ అధికారులు చొరువ తీసుకొని తక్షణం రోడ్డు నిర్మాణం చేస్తే ప్రాణనష్టం జరిగే పరిస్థితి ఏర్పడదని స్థానికులు తెలుపుతున్నారు..ఇప్పటికీ పలుమార్లు పిర్యాదులు చేశాం, విలేకరులు మా రోడ్డు లేని పరిస్థితి చూసి వారికి సైతం జాలి కలిగి రోడ్డు గురించి పలుమార్లు పత్రికల్లో రాయడం జరిగింది.ఈ సారి అయినా మా మీద కరుణ చూపి అధికారులు తక్షణం రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలుపుతున్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ )- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనా రెడ్డి అన్నారు.జూలూరుపాడు ప్రాథమిక పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు (డ్రగ్స్) వాడితే సంభవించే అనర్థాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటుదని తెలిపారు. తెలిసి తెలియని వయస్సులో యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలవుంటున్నారని,మత్తు పదార్దాలు ప్రబలకుండా యువత విద్యార్థులు దృఢ సంకల్పంతో ఉండాలని కోరారు. మత్తు పదార్థాల చ్ఛాయాలకు వెళ్లకుండా విద్యార్థుల అఖంటిత దీక్షకు పునుకోవాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు మత్తు పదార్థాలు వాడితే సంభవించే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లో నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మాదక ద్రవ్యాలు రవాణా,సేవించడం వంటి ఘటనలకు ఎవరైనా పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని సీఐ ఇంద్రసేనా రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దయానంద్, కానిస్టేబుల్ లు వెంకట్, కోటి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సాగునీరు, విద్యుత్తు, రోడ్లు ,ఇండ్లు సమస్యలను పరిష్కరించండి .

**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) వినతి.**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- నియోజకవర్గంలోని సాగునీరు, రోడ్లు, విద్యుత్తు, ఇండ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంద) ప్రతినిధి బృందం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో సాగునీటి సమస్య, రోడ్ల సమస్య, విద్యుత్ సమస్య, ఇండ్ల సమస్య తదితర సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోడు భూములకు పట్టాలు ఉన్నప్పటికీ బోర్లు వేసుకోవడానికి, విద్యుత్ లైన్ తీసుకోవడానికి ఫారెస్ట్ వారు అడ్డుపడుతున్నారని అన్నారు. ఫారెస్ట్ వారు అడ్డుపడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత కలిగిన గిరిజనుల పోడు భూములకు నేటికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. అర్హత కలిగిన వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాచర్ల .సత్యం, ఈసం. శంకర్, ఆర్. మధుసూదన్ రెడ్డి డివిజన్ నాయకులు కొమరం. శాంతయ్య ,గొగ్గల. వెంకటేశ్వర్లు, బొర్రా. వెంకన్న,ఈసం. చంద్రన్న ,పూనం లక్ష్మన్న, జగన్, కృష్ణ,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొదుమూరిని సన్మానించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కొదుమూరి శ్రీనివాసరావు బుధవారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రావు ని శాలువాతో సత్కరించి చిరు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు గణేష్ గుప్తా ,ఇరుకుళ్ల రామకృష్ణ, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.